News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :161 | ఖమ్మం | శనివారం, జూలై 26, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# అంతా సీన్ లేదు.. అంతా మీడియా ఆర్భాటమే:



న్యూఢిల్లీ: ప్రధాని మోడీపై లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఢిల్లీలోని తల్కటోరా స్టేడియంలో జరిగిన ఓ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ప్రధాని మోడీది అంతా షో అని.. ఆయన దగ్గర సబ్జెక్టే లేదని హాట్ కామెంట్స్ చేశారు. మీడియానే మోడీకి ఎక్కువ హైప్ ఇచ్చిందని.. ఆయన వాస్తవికతకు మించి చూపించిందని అన్నారు. ప్రధాని మోడీని రెండు మూడు సార్లు కలిసిన తర్వాత తనకు ఈ విషయం అర్థమైందన్నారు రాహుల్. అలాగే, దేశ బ్యూరోక్రసీలో అణగారిన, అట్టడుగు వర్గాల ప్రాతినిధ్యం తక్కువగా ఉండటంపై కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శల కురిపించారు రాహుల్. దేశ జనాభాలో దళితులు, వెనుకబడిన తరగతులు,

వివరాలు 2లో..

# తెలంగాణ మంత్రిమండలి సమావేశం వాయిదా



సచివాలయంలో ము ఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్య క్షతన శుక్రవారం నిర్వహించాల్సిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం వాయిదా పడింది. ఏఐసీసీ సమావేశంలో పాల్గొనేందుకు మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి దిల్లీలోనే ఉన్నారు. వీరితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి దిల్లీ పర్యటనలో ఉన్నారు. ఐదుగురు మంత్రులు దిల్లీలోనే ఉండటంతో క్యాబినెట్ సమావేశం వాయిదా వేయాలని సీఎం నిర్ణయించారు. ఈనెల 28న మధ్యాహ్నం 2 గంటలకు క్యాబినెట్ భేటీ నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

వివరాలు 2లో..

## బీసీ రిజర్వేషన్లను 2% తగ్గించిన

# ఘనత రేవంత్‌రెడ్డిదే

- ఇంతకు ముందున్న 34 శాతాన్ని 32కి కుదించారు
- ఇప్పుడు 42% అంటున్నా.. అందులో 10% వెళ్లేది అసదుద్దీన్, అక్బరుద్దీన్, అజారుద్దీన్‌లాంటి ధనిక ముస్లింలకే
- మెట్రో రైల్ ప్రాజెక్టుపై సీఎం చెప్పేవన్నీ అబద్ధాలే
- దిల్లీలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 2% తగ్గించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కుతుందని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ఎద్దేవాచేశారు. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్లను 42%కి పెంచినట్లు ఆయన ఆర్భాటం చేస్తున్నా అందులో వాస్తవంగా వారికి వచ్చేది 32శాతమేనని, మిగిలిన 10% అసదుద్దీన్ ఒవైసీ, అక్బరుద్దీన్, అజారుద్దీన్, షబ్బీర్ అలీ లాంటి డబ్బున్న ముస్లింలకే వెళ్తాయని పేర్కొన్నారు. మతం ప్రాతిపదికన కాకుండా మొత్తం 42% రిజర్వేషన్లను నిజమైన బీసీలకు మాత్రమే వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని రేవంత్‌రెడ్డి... కన్వర్టెడ్ బీసీ అని అంటున్నారని, ప్రధానిని విమర్శించే ముందు రాహుల్‌గాంధీ సామాజికవర్గమేంటో బహిర్గతం చేయాలని సవాల్ విసిరారు. ఆయన శుక్రవారం ఇక్కడి తన నివాసంలో విలేకర్లతో మాట్లాడారు. "ఇప్పుడున్న 4% ముస్లిం రిజర్వేషన్లను 10%కి పెంచి బీసీలకే 42% రిజర్వేషన్లు ఇస్తున్నామని కాంగ్రెస్ వెనుకబడిన తరగతులను మోసం చేస్తోంది. మోదీ తీసుకొచ్చిన 10% ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లలో ముస్లింలకు వాటా ఉన్నప్పుడు మళ్లీ ఇప్పుడు ప్రత్యేకంగా 10% ఎలా కేటాయిస్తున్నారో ముఖ్యమంత్రి చెప్పాలి. గతంలో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 34% బీసీ రిజర్వేషన్లు అమలు చేసిన చరిత్ర ఉంది. ఇప్పుడు పెంచినట్లు చెబుతున్న 42%లో ముస్లింలకు 10% పోతే బీసీలకు మిగిలేది 32 శాతమే. దీన్నిబట్టి బీసీల కోటా తగ్గినట్లా, పెరిగినట్లా అన్నది ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. జీహెచ్ఎంసీలోని 150 డివిజన్లలో 50 డివిజన్లను బీసీలకు రిజర్వ్ చేస్తే అందులో 30 సీట్లలో మజ్లిస్ పార్టీ వాళ్లు గెలిచారు. మళ్లీ ఇప్పుడు 42%లో 10% ముస్లిం కోటాను కలపడం వల్ల హైదరాబాద్‌తోపాటు రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీల్లో అన్ని బీసీ సీట్లలో ముస్లింలకు పోటీచేసే అవకాశం దొరుకుతుంది. దీనివల్ల ఏ సామాజిక వర్గానికి లబ్ధి చేకూరుతుందన్నది బీసీలు ఆలోచించుకోవాలి. మూడు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నామన్న పేరుతో కుప్పిగంతులు వేస్తున్న కాంగ్రెస్‌పార్టీకి ఉన్న ఆ మూడూ ఊడిపోవడం ఖాయం. వందమంది రాహుల్‌గాంధీలు, వేయిమంది రేవంత్‌రెడ్డిలు వచ్చినా సరే అక్కడున్న ప్రభుత్వాలు

వివరాలు 2లో..

## రైతులతో భారీగా

# విత్తనోత్పత్తి

- సహకార సంఘాల ద్వారా విత్తనాల పంపిణీ
- మంత్రి తుమ్మల ఆదేశాలు



రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఆధ్వర్యంలో విత్తనోత్పత్తి కార్యక్రమం చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. సంఘాల ద్వారా రైతులను ఎంపిక చేసి వరి, కంది, సోయాబీన్, వేరుసెనగ, పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేయాలని సూచించారు. విత్తనోత్పత్తిపై శుక్రవారం సచివాలయంలో ఆయన తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, నాబార్డు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. 'ప్రతి జిల్లాలో ఇప్పటికే రైతు ఉత్పత్తి సంఘాలుగా మారిన రెండేసి పీఏసీఎస్‌లను ఎంపిక చేసి వాటి సభ్యులైన రైతుల ద్వారా విత్తనోత్పత్తి జరపాలి. వారు ఉత్పత్తి చేసిన విత్తనాలను ఆయా జిల్లాల్లోని మిగతా సహకార సంఘాల రైతులకు పంపిణీ చేసి ఉత్పత్తిని విస్తరించాలి' అని సూచించారు.

**పంట వివరాల అంచనాకు కొత్త ప్రాజెక్టు**

ఆధునిక సాంకేతికతతో రాష్ట్రంలోని పంటల విస్తీర్ణం అంచనాకు ప్రాజెక్టు చేపడతామని మంత్రి తుమ్మల వెల్లడించారు. స్విట్జర్లాండ్ సంస్థ సింథటిక్ అపెర్చర్ డేటా సహకారంతో వ్యవసాయ వర్సిటీ పంటల నమోదు ప్రతిపాదనలను శుక్రవారం మంత్రికి సమర్పించింది. ఉపగ్రహ సాంకేతికతతో సెన్సర్ల ద్వారా పంటల నమోదులో వందశాతం చీడపీడల వివరాలను

వివరాలు 2లో..





## 'కన్వర్టెడ్ బీసీ' అనే పదాన్ని రేవంత్ రెడ్డి కొత్తగా తీసుకు వచ్చారు

- నరేంద్ర మోదీ బీసీ కాదంటూ బీసీ సమాజాన్ని అవమానించారని విమర్శ
- రాహుల్ గాంధీ గురించి అడిగితే కాంగ్రెస్ నేతలు ఏం చెబుతారని ప్రశ్న
- ఆయనకు గోబెల్స్ బహుమతి ఇవ్వాలని చురక

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బీసీ కాదంటూ బీసీ సమాజాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవమానించారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. రాహుల్ గాంధీ గురించి అడిగితే కాంగ్రెస్ నాయకులు ఏం చెబుతారని ఆయన ప్రశ్నించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ, మోదీ కన్వర్టెడ్ బీసీ అనే పదాన్ని రేవంత్ రెడ్డి కొత్తగా తీసుకు వచ్చారని విమర్శించారు.

వివరాలు 2లో..

# హెచ్‌సీఏ ప్రధాన కార్యదర్శి దేవరాజ్ అరెస్టు





- పుణేలో అదుపులోకి తీసుకున్న సీఐడీ పోలీసులు
- హెచ్‌సీఏ అక్రమాల కేసులో ఏ2గా ఉన్న దేవరాజ్
- దేవరాజ్‌తో ఆరుకు చేరిన అరెస్టైన వారి సంఖ్య

వివరాలు 2లో..

# ఐఏఎస్ శ్రీలక్ష్మి.. సీబీఐ కోర్టుకు వెళ్లాల్సిందే

## విచారణను ఎదుర్కోవాల్సిందే పిటిషన్‌ను కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు




ఓఎంసీ కేసులో నిందితురాలైన ఐఏఎస్ అధికారి వై.శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. ఈ కేసు నుంచి తప్పించాలంటూ ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను

వివరాలు 2లో..

# గోవా గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్న అశోక్ గజపతిరాజు

- అశోక్ గజపతిరాజుతో ప్రమాణ స్వీకారం చేయించనున్న బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి
- ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొననున్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రులు నారా లోకేశ్, కొండపల్లి శ్రీనివాస్
- గోవాకు చేరుకున్న అశోక్ గజపతిరాజు కుటుంబ సభ్యులకు విమానాశ్రయంలో స్వాగతం పలికిన ప్రభుత్వ ఉన్నతాధికారులు






వివరాలు 2లో..

# ఏపీలో రక్షణరంగ పరిశ్రమలు ఏర్పాటు చేయండి

## రక్షణ మంత్రికి తెదేపా ఎంపీల బృందం వినతి



ఏపీలో విస్తృతంగా అందుబాటులో ఉన్న భూముల్లో రక్షణరంగ పరిశ్రమలు ఏర్పాటుచేయాలని తెదేపా ఎంపీల బృందం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కోరింది. తెదేపా పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు నేతృత్వంలో ఎంపీలు మాగుంట శ్రీనివాసులురెడ్డి, దగ్గుమళ్ల ప్రసాద్‌లు శుక్రవారం ఇక్కడ రాజ్‌నాథ్‌ను కలిసి

వివరాలు 2లో..



# రాజధానిలో రెండు వైద్య కళాశాలలు, సీబీఎస్ఈ స్కూళ్లు

- వీఐటీ, ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయాల్లో ఏర్పాటు: మంత్రి నారాయణ
- భవన సముదాయాలను పరిశీలిస్తున్న మంత్రి నారాయణ

'రాజధానిలో వీఐటీ, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలు త్వరలో 50 పడకల సామర్థ్యంతో రెండు వైద్య కళాశాలలను ఏర్పాటు చేయనున్నాయి. వచ్చే మార్చి నాటికి ఇవి అందుబాటులోకి వస్తాయి.

వివరాలు 2లో..

# ధవళేశ్వరం వద్ద గోదావరి వరద ఉధృతి..



తెలుగు రాష్ట్రాలతో పాటు ఎగువన కురుస్తున్న వర్షాలకు గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. వరద ఉద్ధృతి పెరగడంతో ధవళేశ్వరం బ్యారేజీ వద్ద 175 గేట్లను ఎత్తి అధికారులు నీటిని విడుదల చేస్తున్నారు.

వివరాలు 2లో..

# బీసీ రిజర్వేషన్లను 2% తగ్గించిన ఘనత రేవంత్‌రెడ్డిదే

కొట్టుకుపోతాయి.

**మెట్రో డీపీఆర్ ఇటీవలే వచ్చింది..**

హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదేపదే పచ్చిఅబద్ధాలు మాట్లాడుతున్నారు. మెట్రో రెండోదశకు సంబంధించి ఈ మధ్యే రాష్ట్ర ప్రభుత్వం నుంచి డీపీఆర్ వచ్చింది. దానిపై కేంద్రం అధ్యయనం చేయాలి. కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్‌ఖట్టర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని దానికి సంబంధించి కొన్ని అంశాలపై వివరణ అడిగారు. ప్రాజెక్టు నిర్వహణ, ఆదాయ పంపిణీ తదితర అంశాలపై కేంద్రమంత్రి రాష్ట్రాన్ని ప్రశ్నించారు. వీటిపై ఒక ఒప్పందానికి రావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, హైదరాబాద్‌లో ఇప్పటికే మెట్రోను నిర్వహిస్తున్న ఎల్‌అండ్‌టీతోపాటు, మెట్రో రెండో దశ చేపట్టబోయే సంస్థల మధ్య ఎంవోయూ జరగాలి. వాటిపై ఎలాంటి అవగాహనకు రాకుండానే ప్రాజెక్టుకు ఎలా అనుమతి ఇస్తారు? ఇప్పటికే ఎల్‌అండ్‌టీ సంస్థ నష్టాల్లో ఉంది. రేపు వచ్చే కొత్త లైన్‌కు నష్టాలు వస్తే ఎవరు భరిస్తారు అన్నదానిపై స్పష్టతకు రావాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం దేశంలోని అన్ని ప్రధాన నగరాలకూ మెట్రోరైలు ప్రాజెక్టులు ఇచ్చింది. ప్రస్తుతం తెలంగాణలో నడుస్తున్న హైదరాబాద్ మెట్రోకు రూ.1,400 కోట్లు సాయం చేసింది. భవిష్యత్తులోకూడా రాష్ట్ర ప్రభుత్వానికి 100% సహకారం అందించడానికి కట్టుబడి ఉంది. ముఖ్యమంత్రి లేఖ ఇచ్చినంత మాత్రాన వెంటనే డబ్బులివ్వరు. పైన ప్రస్తావించిన ప్రశ్నల గురించి ముఖ్యమంత్రిని అడిగితే ఆయన తనకేమీ అవగాహన లేదని, తమ అధికారులను తీసుకొస్తానని, ఇరుపక్షాల అధికారులతో కలిసి కూర్చుందామని అంటే కేంద్ర మంత్రి మనోహర్‌లాల్‌ఖట్టర్ ఓకే చెప్పారు. ఆ తర్వాత తెలంగాణ ప్రభుత్వం నుంచి ఇంతవరకూ అధికారులెవ్వరూ రాలేదు" అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# గోవా గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్న అశోక్ గజపతిరాజు

గోవా గవర్నర్‌గా సీనియర్ నేత పూసపాటి అశోక్ గజపతిరాజు ఈరోజు బాధ్యతలు చేపట్టనున్నారు. గవర్నర్ బంగ్లా దర్బార్ హాలులో ఉదయం 11:00 గంటలకు అశోక్ గజపతిరాజుతో బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అనంతరం అశోక్ గజపతిరాజు గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు.

ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఏపీకి చెందిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రులు నారా లోకేశ్, కొండపల్లి శ్రీనివాస్, గోవా ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, ఉన్నతాధికారులు, రాజకీయ పార్టీల ప్రముఖులు తదితరులు హాజరుకానున్నారు.

కాగా, ప్రమాణ స్వీకార నేపథ్యంలో అశోక్ గజపతిరాజుతో పాటు ఆయన అర్ధాంగి సునీలా గజపతిరాజు, కుమార్తె, విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, మరో కుమార్తె విద్యావతిదేవి నిన్న రాత్రే గోవాకు చేరుకున్నారు.

అశోక్ కుటుంబంతో పాటు ఆయన సన్నిహితులు, బంధువులు, పలువురు టీడీపీ నేతలు ఇప్పటికే అక్కడకు వెళ్లారు. గోవా విమానాశ్రయంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు అశోక్ గజపతిరాజుకు స్వాగతం పలికారు.

# ఏపీలో రక్షణరంగ పరిశ్రమలు ఏర్పాటు చేయండి

- మొదటి పేజి తరువాయి

ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు మే 19వ తేదీన కేంద్రానికి దీనిపై లేఖరాసినట్లు ఆయనకు గుర్తుచేశారు. జగ్గయ్యపేట-దొనకొండల మధ్య అందుబాటులో ఉన్న 6వేల ఎకరాల్లో మిసైల్, ఆయుధ ఉత్పత్తులు, లేపాక్షి-మడకశిర మధ్య 10 వేల ఎకరాల్లో విమానాలు, రక్షణ ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, విశాఖపట్నం-అనకాపల్లి మధ్య 3 వేల ఎకరాల్లో నౌకాపరికరాలు, ఆయుధాల పరీక్ష కేంద్రాలు, కర్నూలు-ఓర్వకల్లు మధ్య 4 వేల ఎకరాల్లో డ్రోన్లు, రోబోటిక్స్, అధునాతన పరికరాల ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటుచేయాలని కోరారు. తిరుపతి ఐఐటీలో డీఆర్‌డీఓ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నెలకొల్పాలని విజ్ఞప్తిచేశారు. అలాగే పాలసముద్రంలో రూ.2,400 కోట్లతో తలపెట్టిన బెల్ వ్యూహాత్మక సముదాయం, నెల్లూరులో 60వేల టన్నుల వార్షిక సామర్థ్యంతో అల్యూమినియం ఎల్లాయ్ ప్లాంట్ ఏర్పాటును ముందుకు తీసుకెళ్లాలని కోరారు. లేపాక్షి-మడకశిర మధ్య అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎంసీఏ) ఎంఆర్‌ఓ, అసెంబ్లీ ప్లాంట్, విశాఖపట్నంలో నేవల్ సెజ్ ఏర్పాటుచేయాలని

విజ్ఞప్తిచేశారు. ఈ ప్రాజెక్టులన్నీ ఆత్మనిర్భర్ భారత్ విజన్‌కు అనుసంధానంగా ఉన్నందున వాటిని కార్యరూపంలో పెట్టేందుకు కేంద్రం చర్యలు తీసుకోవాలని కోరారు. దీనివల్ల ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధితోపాటు ఉద్యోగాల కల్పన సాధ్యమవుతుందని రాజ్‌నాథ్‌సింగ్‌కు విజ్ఞప్తిచేశారు.

# ఐఏఎస్ శ్రీలక్ష్మి.. సీబీఐ కోర్టుకు వెళ్లాల్సిందే

- మొదటి పేజి తరువాయి

న్యాయస్థానం కొట్టివేసింది. సీబీఐ అభియోగాలపై సీబీఐ కోర్టులోనే విచారణ ఎదుర్కొని నిరూపించుకోవాలని పేర్కొంది. ఓబుళాపురం మైనింగ్ అక్రమాల కేసులో డిశ్చార్జి పిటిషన్‌ను సీబీఐ కోర్టు కొట్టివేయడంతో శ్రీలక్ష్మి హైకోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.లక్ష్మణ్ శుక్రవారం తీర్పు వెలువరించారు. సీబీఐ ఆరోపణల్లో ప్రాథమిక ఆధారాలున్నందున కేసును కొట్టివేయలేమన్నారు. 68.5 హెక్టార్లు, 39.5 హెక్టార్లకు సంబంధించిన లీజుల మంజూరులో ఓఎంసీకి లబ్ధి చేకూర్చేలా తీసుకున్నారనే నిర్ణయాలు చట్టపరిధిలో జరిగాయా లేదా అనేది ఆ కోర్టులో తేల్చుకోవాలన్నారు. శాతవాహన ఇస్పాత్, జింపెక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ల దరఖాస్తులను తిరస్కరించడం, క్యాప్టివ్ మైనింగ్ పదాన్ని జీవోలో విస్మరించడం వంటివి చట్ట పరిధిలోనే ఉన్నాయని నిరూపించుకోవాల్సిన బాధ్యత పిటిషనర్‌పైనే ఉందన్నారు. రివిజన్ పిటిషన్‌లో పిటిషనర్ లేవనెత్తిన అంశాలను పరిశీలించలేమన్నారు. మాజీ కార్యదర్శి కృపానందం, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిలపై కేసును సీబీఐ కోర్టు కొట్టివేసిందనే కారణంతో ఇక్కడ పిటిషన్‌ను అనుమతించలేమన్నారు. ఈ కేసులో సీబీఐ ప్రత్యేక న్యాయవాది శ్రీనివాస్ కపాటియా వాదనలు వినిపించారు.

మళ్లీ సీబీఐ కోర్టుకు ఓఎంసీ కేసులో నిందితులైన గాలి జనార్దన్‌రెడ్డి, బి.వి.శ్రీనివాసరెడ్డి, గనుల శాఖ మాజీ డైరెక్టర్ వి.డి.రాజగోపాల్, గాలి వ్యక్తిగత సహాయకుడు అలీఖాన్‌కు ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ సీబీఐ కోర్టు తీర్పు వెలువరించగా, హైకోర్టు ఆ శిక్ష అమలును నిలిపివేసిన విషయం విదితమే. మిగిలిన నిందితుల విచారణ పూర్తయినందున శ్రీలక్ష్మి పాత్రపై మరోసారి విచారణ చేపట్టాల్సి ఉంది. ఆమెపై కేసును నిరూపించడానికి అవసరమైన సాక్షులను పిలిపించి వాంగ్మూలాలు నమోదు చేయడంతోపాటు క్రాస్ ఎగ్జామినేషన్ చేయాల్సి ఉంటుంది. అయితే హైకోర్టు తీర్పుపై శ్రీలక్ష్మి సుప్రీం కోర్టును ఆశ్రయించే అవకాశమూ ఉంది.

విఫల యత్నాలు ఓబుళాపురం మైనింగ్ కేసు నుంచి బయట పడటానికి శ్రీలక్ష్మి చేయని ప్రయత్నాలు లేవు. సీబీఐ కేసును కొట్టివేయాలని కోరుతూ మొదట హైకోర్టులో పిటిషన్ వేశారు. ప్రాథమిక ఆధారాలున్నందున కేసును కొట్టివేయలేమని హైకోర్టు తిరస్కరించింది.

అక్రమ మైనింగ్ వరకే దర్యాప్తు చేపట్టాలంటూ సీబీఐకి హైకోర్టు ఆదేశాలు జారీ చేయడంతో ఓబుళాపురం గనుల సరిహద్దు వివాదం సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్నందున అది తేలేదాకా విచారణ నిలిపి వేయాలంటూ మరో పిటిషన్ దాఖలు చేయగా హైకోర్టు దానిని కూడా కొట్టివేసింది.

దీంతో మళ్లీ సీబీఐ కోర్టును ఆశ్రయించారు. సీబీఐ కోర్టు దానిని కొట్టివేయడంతో హైకోర్టులో రివిజన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన హైకోర్టు శ్రీలక్ష్మిపై కేసును కొట్టివేయడంతో.. సీబీఐ సుప్రీం కోర్టును ఆశ్రయించింది.

తిరిగి ఇరుపక్షాల వాదనలను విని తేల్చాలంటూ సుప్రీం కోర్టు ఈ కేసును మళ్లీ హైకోర్టుకే పంపింది.

దీనిపై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టగా ఆమె తరఫు న్యాయవాదులు అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో సీఆర్‌పీసీ సెక్షన్ 482 కింద శ్రీలక్ష్మి దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తి కొట్టివేసినందున అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ పిటిషన్ విచారణలో ఉండగా శ్రీలక్ష్మి ఇద్దరు న్యాయవాదులను మార్చి చివరికి సీనియర్ న్యాయవాది కె.వివేక్‌రెడ్డికి అప్పగించారు.

# 6 డిస్టిలరీల ముడుపులే రూ. 1,677 కోట్లు

**ఐదేళ్లలో ఆ సంస్థలకు ఏపీఎస్‌బీసీఎల్ నుంచి రూ.10,835.37 కోట్ల మద్యం ఆర్డర్లు సిట్ దర్యాప్తులో గుర్తింపు**

మద్యం డిస్టిలరీలు, సరఫరా కంపెనీల నుంచి రూ.3,500 కోట్లకు పైగా ముడుపులు కొల్లగొట్టిన వైకాపా మద్యం ముఠా పెద్దలు.. ప్రధానంగా 16 కంపెనీల నుంచి రూ.1,677.68 కోట్ల మేర వసూలు చేసినట్లు సిట్ గుర్తించింది. 2019-24 మధ్య ఆ కంపెనీలకు రూ.10,835.37 కోట్ల విలువైన మద్యం సరఫరా ఆర్డర్లు కట్టబెట్టి వారి నుంచి భారీగా లబ్ధి పొందినట్లు తేల్చింది. జగన్ జమానాలో ఐదేళ్లలో ఏపీఎస్‌బీసీఎల్ రూ.23,838.35 కోట్ల విలువైన సరఫరా ఆర్డర్లు ఇచ్చింది. ఏపీఎస్‌బీసీఎల్ వద్ద 111 సంస్థలు రిజిస్టర్ అవ్వగా.. వాటిలో 40 కంపెనీలకే 90 శాతం ఆర్డర్లు కట్టబెట్టింది. ఫలితంగా వాటినుంచి రూ.3,500 కోట్ల మేర ముడుపులు మద్యం ముఠాకు చేరాయి. కీలకమైన 16 సంస్థల నుంచి రూ.1,677 కోట్ల ముడుపులు ఎలా తీసుకున్నారో సిట్ తేల్చింది. వాటిలో కొన్ని రాజ్ కెసిరెడ్డి బినామీలేనని నిగ్గుతేల్చింది. రాజ్ కెసిరెడ్డి ఈ బినామీ కంపెనీలకు భారీ మొత్తంలో తానే ఆర్డర్లు ఇచ్చుకుని, మిగతా కంపెనీల మాదిరిగానే బిగ్ బాస్‌కు ముడుపులు చెల్లించారని సిట్ నిర్ధారించింది. ఆ వివరాల్ని ప్రాథమిక అభియోగపత్రంలో ప్రస్తావించింది.

**ముడుపులు ఇలా తీసుకున్నారు..**

'ఏపీఎస్‌బీసీఎల్ నుంచి సొమ్ము జమ అయిన వెంటనే ముడుపుల మొత్తాల్ని డిస్టిలరీలు ముడి సరకు కొనుగోలు, బ్రాండ్ ప్రమోషన్ పేరిట పలు సంస్థల ఖాతాల్లోకి మళ్లించేవి. వారి నుంచి నగదు విత్‌డ్రా చేయించి ఆ మొత్తాన్ని ముడుపులుగా చెల్లించేవి. తర్వాత వైకాపా ముఠా ఈ డబ్బును స్థిరాస్తి రంగంలోనూ, డొల్ల కంపెనీల్లోనూ పెట్టేది. హవాలా ద్వారా అంతిమ లబ్ధిదారుకు చేర్చేది..' అని సిట్ తేల్చింది.

ఏ కంపెనీ ఎవరిది?

1. అదాన్ డిస్టిలరీస్: రాజ్ కెసిరెడ్డి, విజయసాయిరెడ్డిలు వారి బినామీలను డైరెక్టర్లుగా పెట్టి ఏర్పాటు చేసిన సంస్థ. తర్వాత పూర్తిగా రాజ్ కెసిరెడ్డి గుప్పిట్లోకి చేరింది. ఎస్పీవై డిస్టిలరీస్‌ను సబ్‌లీజుకు తీసుకుని అదాన్ సుప్రీం బ్లెండ్ విస్కీ తయారు చేసింది.
2. లీలా డిస్టిలరీస్: ఎస్ఎన్‌జే షుగర్స్ అనుబంధ సంస్థ. ఆ డైరెక్టర్లను బెదిరించి రాజ్ కెసిరెడ్డి తన ఆధీనంలో పెట్టుకున్నారు. పురుషోత్తం వరుణ్‌కుమార్‌ను (ఏ-40) ఏపీ హెడ్‌గా నియమించి భారీగా దోచుకున్నారు. లీలాస్ బ్రిలియెంట్ బ్లెండ్ సుపీరియర్ గ్రెయిన్ విస్కీ, బ్రిటిష్ ఎంపైర్ ప్రీమియం మెచ్యూర్డ్ బ్రాండ్లు తయారు చేయించారు.
3. యూవీ డిస్టిలరీస్: రాజ్ కెసిరెడ్డి బినామీ సంస్థ. హైదరాబాద్‌లోని అరేట్ ఆసుపత్రిలో డైరెక్టర్లుగా ఉన్న తీగల ఉపేందర్‌రెడ్డి, తీగల విజేందర్‌రెడ్డిల పేరిట దీన్ని ఏర్పాటు చేశారు.
4. పీవీ స్పిరిట్స్ డిస్టిలరీస్ ఎల్ఎల్‌పీ: రాజ్ కెసిరెడ్డి బినామీ సంస్థ. తన తోడల్లుడు ముప్పిడి అవినాష్‌రెడ్డి బంధువైన సోమ రామ్మోహన్‌రెడ్డి పేరుతో దీన్ని నెలకొల్పారు. అవినాష్‌రెడ్డి తల్లి ముప్పిడి రూపిణీరెడ్డితో పెట్టుబడి పెట్టించినట్లు చూపించారు.
5. ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్: మద్యం కుంభకోణం కేసు నిందితుడు (ఏ-6) సజ్జల శ్రీధర్‌రెడ్డి డైరెక్టర్‌గా కొనసాగిన కంపెనీ. ఈ డిస్టిలరీ కార్యకలాపాల పునరుద్ధరణ కోసం మిథున్‌రెడ్డి, విజయసాయిరెడ్డిలు అరబిందో గ్రూపు ద్వారా రుణం ఇప్పించారు. దారుహౌస్ ఎక్స్‌వో బ్రాందీని ఎస్పీవై ఉత్పత్తి చేసింది. వైకాపా ముఠా దీన్ని సబ్‌లీజుకు తీసుకుని అనేక బ్రాండ్లను తయారు చేయించి.. ఏపీఎస్‌బీసీఎల్‌కు అమ్మింది.
6. శర్వాణీ ఆల్కో బ్రూ: వైకాపా ప్రభుత్వ పెద్దలకు అత్యంత సన్నిహితులైన ఎనుకొండ చంద్రారెడ్డి, టీకే మహేశ్వర్‌సింగ్‌లు దీని డైరెక్టర్లు. వైకాపా హయాంలో అత్యంత వివాదాస్పదమైన ఆంధ్రగోల్డ్ విస్కీని వీరే సరఫరా చేశారు.

# హెచ్‌సీఏ ప్రధాన కార్యదర్శి దేవరాజ్ అరెస్టు

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో చోటుచేసుకున్న అవినీతి వ్యవహారాల కేసులో సంస్థ ప్రధాన కార్యదర్శి దేవరాజ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. సీఐడీ అధికారులు అతడిని పుణేలో అదుపులోకి తీసుకున్నారు. హెచ్‌సీఏ అక్రమాల కేసులో దేవరాజ్ ఏ2గా ఉన్నారు. తాజా అరెస్టుతో ఈ కేసులో అరెస్టయిన వారి సంఖ్య ఆరుకు చేరింది. హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావును పోలీసులు ఇదివరకే అరెస్టు చేశారు. నకిలీ పత్రాలను సమర్పించి ఆయన అధ్యక్ష పదవిని పొందినట్లు ఆరోపణలు రావడంతో అరెస్టు చేసినట్లు సీఐడీ అధికారులు పదిహేను రోజుల క్రితం వెల్లడించారు. ఆయనతో పాటు మరో నలుగురిని కూడా అదుపులోకి తీసుకున్నారు. తాజాగా మరొకరిని అరెస్టు చేశారు.

## 'కన్వర్టెడ్ బీసీ' అనే పదాన్ని రేవంత్ రెడ్డి కొత్తగా తీసుకు వచ్చారు

- మొదటి పేజి తరువాయి

అందుకు ఆయనకు గోబెల్స్ బహుమతి ఇవ్వాలని ఎద్దేవా చేశారు. రాష్ట్ర బీజేపీ కమిటీలో 20 పోస్టులు మాత్రమే ఉన్నాయని రామచందర్ రావు అన్నారు. ఎనిమిది మంది ఉపాధ్యక్షులు, ముగ్గురు ప్రధాన కార్యదర్శులు, ఏడుగురు కార్యదర్శులు, ఒక కోశాధికారి పోస్టు ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ కుటుంబ పార్టీ అయినందువల్లే జంబో కమిటీ ఉంటుందని ఎద్దేవా చేశారు. గత ఐదేళ్లుగా తనకు ఎలాంటి రాష్ట్ర పదవి లేదని, ఇప్పుడు అధ్యక్షుడిగా ఎన్నికయ్యానని అన్నారు.

# రైతులతో భారీగా విత్తనోత్పత్తి

- మొదటి పేజి తరువాయి

తెలుసుకునే వీలుందని వీసీ జానయ్య తెలిపారు. దీనిపై మంత్రి మాట్లాడుతూ.. స్విట్జర్లాండ్ సంస్థ సహకారంతో ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో పంటల వారీగా సాగు విస్తీర్ణాన్ని అంచనా వేయడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.

## ధవళేశ్వరం వద్ద గోదావరి వరద ఉధృతి..

- మొదటి పేజి తరువాయి

ప్రస్తుతం 2,16,300 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేసినట్లు తెలిపారు. బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో చాలా ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండగా మిగతా చోట్ల కూడా ముసురు వాతావరణం నెలకొంది.రెండు రాష్ట్రాల్లోని వాగులు, వంకలు, నదులకు వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. తూర్పు గోదావరి జిల్లాలో ఎడతెరిపిలేని వర్షాల కారణంగా లంక గ్రామాల్లోకి వరద నీరు చేరింది. రాబోయే మూడ్రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

## అంతా సీన్ లేదు.. అంతా మీడియా ఆర్భాటమే

గిరిజనులు, మైనారిటీలు కలిసి దాదాపు 90% ఉన్నారు. కానీ బడ్జెట్ రూపొందించిన తర్వాత జరిపే హల్వా వేడుకలో ఈ 90% మందికి ప్రాతినిధ్యం వహించే వారు ఎవరూ లేరని విమర్శించారు. కానీ ఈ 90% జనాభా దేశ ఉత్పాదక శక్తిని ఏర్పరుస్తుందని అన్నారు.తాను 2004లో రాజకీయాల్లోకి వచ్చా.. ఇప్పటికీ 21 సంవత్సరాలు గడిపోయాయి. నా రాజకీయ జీవితంలో దళితులు, షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) సమస్యలను అర్థం చేసుకున్నాను కానీ ఇతర వెనుకబడిన తరగతుల (ఓబిసి) వర్గాల ప్రయోజనాలను పరిరక్షించడంలో విఫలమయ్యానని రాహుల్ గాంధీ ఒప్పుకున్నారు. ఇది తనే తప్పేనని.. త్వరలోనే తప్పును సరిదిద్దుకుంటానని మాట ఇచ్చారు. యూపీఏ హయాంలో ఓబీసీల సమస్యలను తాను అర్థం చేసుకుని ఉంటే దేశంలో ఇప్పటికే కుల గణన జరిగి ఉండేదని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ఇప్పటికే తమ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణలో విజయవంతంగా కుల గణన సర్వే నిర్వహించామని.. త్వరలోనే మిగిలిన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కూడా క్యాస్ట్ సెన్సెస్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. తెలంగాణలో నిర్వహించిన కుల గణన ఒక రాజకీయ భూకంపమని.. ఇది దేశ రాజకీయ భూమిని కుదిపేసిందన్నారు. దాని ప్రకంపనల ప్రభావం దేశమంతటా ఉంటుందని అభిప్రాయపడ్డారు రాహుల్ గాంధీ.

## రాజధానిలో రెండు వైద్య కళాశాలలు, సీబీఎస్ఈ స్కూళ్లు

- మొదటి పేజి తరువాయి

రెండు సీబీఎస్ఈ పాఠశాలలనూ ఆయా విశ్వవిద్యాలయాలు నెలకొల్పుతాయి' అని పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పి.నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన సీఆర్డీఏ ఇంజినీర్లతో కలిసి ఐకానిక్ టవర్స్, హ్యాపీనెస్ట్, నేలపాడులో నిర్మిస్తున్న గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులు, గ్రూప్-డి ఉద్యోగుల భవన సముదాయాల నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మీడియాతో మంత్రి నారాయణ మాట్లాడారు. రాజధాని పనులు సరిగా జరగడం లేదన్న దుష్ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని కోరారు. మూడేళ్లలో పనులు పూర్తిచేసి తీరుతామని స్పష్టం చేశారు. రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతుల రిటర్నబుల్ ప్లాట్ల అభివృద్ధి పనులను త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ప్లాట్ల అభివృద్ధికి టెండర్లు పూర్తి చేశామన్నారు. 360 కి.మీ. ట్రంకురోడ్లు, 1500 కి.మీ. మేర లేఔట్ రోడ్లు నిర్మించాలన్నారు. మాస్టర్‌ప్లాన్ ప్రకారం కొండవీడు, పాలవాగుల పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి నారాయణ చెప్పారు.

**ఉద్యోగులకు మెరుగైన సదుపాయాలు**

'రాజధానిలో ఉద్యోగుల కోసం 4వేల ప్లాట్లతో ఒక టౌన్‌షిప్ ఏర్పడనుంది. అక్కడ 16వేల మంది నివసించే అవకాశం ఉంది. గెజిటెడ్ ఆఫీసర్ల కోసం 14 టవర్లలో 1,140 ప్లాట్లు నిర్మిస్తున్నాం. మరో 5 టవర్ల నిర్మాణం వేగంగా కొనసాగుతోంది. నాన్ గెజిటెడ్ ఆఫీసర్ల కోసం 21 టవర్లలో 1995 ప్లాట్లు నిర్మిస్తున్నాం. వీటిలో 9 టవర్ల నిర్మాణం పూర్తయింది. మిగతావి డిసెంబరు నెలాఖరుకు పూర్తవుతాయి. రాజధానిలో సిగ్నళ్ల సమస్యలు లేకుండా సెల్‌ఫోన్ టవర్ల నిర్మాణాలు జరిగేలా చర్యలు తీసుకుంటాం' అని మంత్రి పేర్కొన్నారు.

# స్కూల్ బ్యాగుల వితరణ.

- లైఫ్ స్టైల్ షాప్ సౌజన్యంతో ఇచ్చిన స్కూల్ బ్యాగులను పంపిణీ చేసిన మాజీ కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జూలై 25,**కొత్తగూడెంలోని ప్రముఖ వ్యాపార సంస్థ లైఫ్ స్టైల్ షాప్ యాజమాన్యం వితరణగా అందజేసిన స్కూల్ బ్యాగులను చిట్టి రామవరం స్కూల్ విద్యార్థులకు 11వ వార్డు మాజీ కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్ ఆధ్వర్యం లో పేద విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ హెచ్ఎం ఉష అధ్యక్షతన జరిగిన సమావేశంలో భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి సమాజంలో సంపాదించిన మొత్తాన్ని దాచుకోవాలని చూసే ఈ రోజుల్లో ఎంతో పెద్ద హృదయంతో ఎంతో మంచితనంతో పేద విద్యార్థుల కు సహాయం చేయాలని లైఫ్ స్టైల్ యాజమాన్యానికి ఆలోచన రావడం, దానిని ఆచరించటం అభినందనీయమని ఆయన కొనియాడారు. భవిష్యత్తులో కూడా వీరి సంస్థకు మరింత మంది పేదలకు సహాయం సహాయం చేసే ధైర్యాన్ని ఇచ్చి వారు మరింత అభివృద్ధి చెందాలని నా తరఫున స్కూలు విద్యార్థుల తరఫున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని వారన్నారు .ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం ఉష ,టీచర్స్ ప్రిస్కిల్లా ,కిషన్, అంగన్వాడి టీచర్స్ శ్రీదేవి, తులసి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తూరుబాక కల్వర్టు వద్ద ఇసుక లారీలు నడవద్దని ధర్నా.

- సి ఐ అశోక్ గారి హామీ మేరకు ఆందోళన విరమింపు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 25,**దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామం కల్వర్టు రోడ్డుపై అత్యధిక లోడుతో ఇసుక లారీలు రోజు 100 నుంచి 200 రోజు తిరుగుతున్నాయి. దీని ప్రభావం వల్ల అక్కడ ఉన్న రోడ్డు, చిత్తడి చిత్తడి అయిపోయి బాగా డామేజ్ అయిపోయింది.ఈ లారీలు తిరగడం వల్ల కనీసం ఆంబులెన్స్ రావడానికి కూడా మార్గం సరిగ్గా లేదు. అందువలన తూరుబాక కలవర్టు వద్ద ధర్నా చేశారు.

ఈ కార్యక్రమంలో రావులపల్లి పృధ్వి, నిమ్మగడ్డ శ్రీనివాస్, చంచల కృష్ణ, తణుకు సాగర్, సాగర్, వాగే వెంకటేశ్వరరావు, తూరుబాక సర్పంచ్ భూక్య చందు, బానోతు నగేష్, జక్కుల శరత్ ,మోతుకూరి సాయిబాబు, మోతుకూరి వినోద్, గుమ్మడి అనిల్ మరియు తూరుబాక యూత్ తదితరులు పాల్గొన్నారు

## మురికి కూపంలో అశోక్ నగర్ కొత్త కాలనీ..

- పారిశుద్ధ్యం మరచిన అధికారులు....
- కాలనీలో సమస్యలపై పర్యటించిన సిపిఎం బృందం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జూలై 25,**తక్షణమే అశోక్ నగర్ కొత్త కాలనీలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు అన్నారు. సిపిఎం 14 వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో పార్టీ పట్టణ సిపిఎం బృందం సమస్యలపై పర్యటన చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత అనేక పర్యాయాలు గ్రామ పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. అశోక్ నగర్ కొత్త కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని గత అనేక నెలలుగా డ్రైనేజీ పూడిక తీయకపోవడం తో పిచ్చి మొక్కలు, పిచ్చి చెట్లు పెరిగి అడవిని తలపిస్తున్నాయని అన్నారు. దోమలు విపరీతంగా పెరిగి డెంగ్యూ మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మారుమూల కాలనీల పట్ల అధికారులు వివక్షత వీడాలని, పేదల నివాస ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. తక్షణమే అశోక్ నగర్ కొత్త కాలనీలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పారిశుధ్యం చేపట్టాలని, దోమల మందు పిచికారి చేయాలని, బ్లీచింగ్ చల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకట రామారావు, పి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, చాట్ల శ్రీనివాస్, అజయ్ కుమార్, కనక శ్రీ, శాఖ కార్యదర్శి గోవర్ధన ఝూన్సీ స్థానిక నాయకులు చెన్నూరి వెంకటరమణ జానకమ్మ, హైమావతి, లంబు రమణ, వై పూర్ణిమ, మునీశ్వరరావు, సాంబ, 17వ వార్డు జోన్ కన్వీనర్ డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.ు

# పేదవాడి ఎన్నో ఏళ్ల కల సాకారం అయింది.





- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు.
- అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు.
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.
- కొత్తగూడెం, పాల్వంచ మండలాల్లో ఘనంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం..

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్), జూలై 25,**కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలను కొత్తగూడెం క్లబ్‌లో మరియు పాల్వంచ కనకదుర్గ ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల కి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న పేదవారి కల నేడు సాకారమైంది. గత ప్రభుత్వ కాలంలో రేషన్ కార్డుల పంపిణీ ఆగిపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సమర్థంగా రేషన్ కార్డుల పంపిణీ చేపట్టింది అని తెలిపారు.

ఇప్పటివరకు కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో మొత్తం 4,633 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయగా 7,962 కార్డుల్లో కుటుంబ సభ్యుల వివరాలు జతపరిచారు. కొత్తగూడెం మండలంలో ప్రత్యేకంగా 1,733 కొత్త కార్డులు మంజూరు కాగా, 2,188 కార్డుల్లో కుటుంబ సభ్యుల వివరాలు చేర్చారు. ఇంకా దాదాపు 2,000 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని, 600 దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయని చెప్పారు. పాల్వంచ మండల పరిధిలో నూతనంగా 1727 మరియు కుటుంబ సభ్యుల వివరాలు జతపరిచినవి 3584 కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. గతంలో దొడ్డు బియ్యంతో పేదలకు ఇబ్బందిగా ఉండేది. ఇప్పుడు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం నాణ్యతతో పాటు, వారి ఆకలిని తీర్చడమే కాక, ఆర్థికాభివృద్ధికి దోహదపడుతోంది. ఈ తరహా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టాలని కోరుతున్నాం, అని శాసనసభ్యులు అన్నారు.

**కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ...**

కొత్తగూడెం నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేశాం. తక్కువ సమయంలోనే దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి, మంజూరు ప్రక్రియ చేపట్టాం. అలాగే, కుటుంబ సభ్యుల వివరాలను కూడా సమగ్రంగా నవీకరణ చేశాం,అని తెలిపారు. ప్రభుత్వం పేదవారి కోసం సరఫరా చేస్తున్న సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకొని వారు ఆర్థికంగా ముందుకెళ్లాలని కోరుకుంటున్నాం. ఇంకా ఎవరికైనా రేషన్ కార్డు మంజూరు కాకపోతే, వారు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని కలెక్టర్ వెల్లడించారు.


అనంతరం శాసనసభ్యులకు కూనంనేని సాంబశివరావు మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారిని రుక్మిణి, సంబంధిత శాఖల అధికారులు, రేషన్ కార్డుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ లో హౌస్ హెూల్డ్ మ్యాపింగ్ స్ప్లిట్టింగ్ కోసం ఎదురుచూపులు

**సీ కే న్యూస్ కోటబొమ్మాళి,శ్రీకాకుళం జిల్లా ప్రతినిధి,(జామి గోవిందరావు),జూలై 25,**ఏపీలో చాలా రోజులుగా సంక్షేమ పథకాలు అమలు జరిగిన సందర్భంలో అందరూ సచివాలయాలు చుట్టూ తిరుగుతున్నారన్నది మన అందరికి తెలిసిందే.అయితే అందరికీ హౌసేహెూల్డ్ మ్యాపింగ్ లో సమస్యలు తలెత్తున్నాయి.చాలా మంది స్ప్లిటింగ్ అవ్వక ఇబ్బంది పడుతున్నారు. దీనిని ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

తల్లికి వందనం,కొత్త రేషన్ కార్డు, పెన్షన్,ఆరోగ్య శ్రీ వంటి పథకాలకు ఈ హౌసేహెూల్డ్ మ్యాపింగ్ సమస్య చాలా ఇబ్బందిగా మారింది.వెంటెనే హౌస్ హెూల్డ్ మ్యాపింగ్ స్ప్లిటింగ్ ఇవ్వాలని మంత్రిగారికి తెలియజేయమని ప్రజలు కోరుకుంటున్నారు.




## ఆసరా పెన్షనుల పెంపు పై ప్రభుత్వం తక్షణమే ప్రకటన చేయాలి.



**సి కె న్యూస్ జులై 25 శుక్రవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**ధర్మసాగర్ మండల కేంద్రంలోని సాయిపేట గ్రామంలో ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి,

ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి గంగారపు శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో వృద్ధుల, వితంతువుల, వికలాంగుల, దివ్యాంగుల,పెన్షన్ పెంపుపై మండల సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కందుకూరి సోమన్న మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి పాల్గొని మాట్లాడుతూ.

వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, దివ్యంగులకు పెన్షన్ పెంచకపోవడమంటే 50 లక్షలకు పైగా ఉన్న పేదలను దగా చేయడమే అన్నారు

పెన్షన్ దారుల బాధలు ప్రభుత్వానికి ఎట్లాగూ కనబడడం లేదు.కనీసం ప్రతిపక్షా, పార్టీలకు కనబడడం లేదా

కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ పై ఇచ్చిన హామీని నెరవేర్చాలి. తమ మేనిఫెస్టో ప్రకారమే వికలాంగులకు 6వేలు, చేయూత పెన్షన్ దారులకు 4 వేలకు పెంచాలని అన్నారు.

ఆగష్టు మొదటి వారంలో హనుమకొండ లో,

ఆగష్టు 13 న హైదరాబాద్ ఎల్ బి స్టేడియం లో జరుగు వికలాంగుల, వృద్ధుల, వితంతువుల, దివ్యంగుల సభను విజయవంతం చేయడంలో భాగంగా ధర్మసాగర్ మండల కేంద్రంలోని సాయిపేట గ్రామానికి వెళ్లి వికలాంగులను వృద్ధులను వితంతువులను దివ్యాంగులను కలిసి సమావేశం ఏర్పాటు చేసి పెన్షన్ సాధించుకునే విధానం పై పెన్షన్, మరియు హక్కులు, ఆత్మ గౌరవంను,పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మరో పోరాటం చేసి సాధించుకోవాలని అన్నారు.

బండారి సురేందర్ ఎం ఎస్ పి మండల అధ్యక్షులు,
సోంపెల్లి అన్వేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు,
సింగారపు పవన్ మాది ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు,గంగారపు రాజు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఆధ్వర్యంలో కమిటీలను ఎన్నుకోవడం జరిగినది వికలాంగులు, వృద్ధులు, వితంతువులలిగ్రామా కమిటీలను ఎన్నుకోవడం జరిగినది
విహెచ్పిఎస్ గ్రామా కమిటీ అధ్యక్షులుఇమ్మడి ప్రవీణ్ అధికార ప్రతినిధి సింగపూర్ పోచయ్య, ఉపాధ్యక్షులు రాజకుమార్, ప్రధాన కార్యదర్శిలి గంగారపు చేరలు,
సహాయ కార్యదర్శిలి సోంపెల్లి పవన్ కళ్యాణ్, వితంతువుల గ్రామా కమిటీ అధ్యక్షులు సింగారపు సునీత, అధికారప్రతినిధిలి సోంపెల్లి పోషమ్మ, ఉపాధ్యక్షులుసోంపెల్లి భద్రమ్మ, ప్రధాన కార్యదర్శిలి మండల అరుణ, ప్రచార కార్యదర్శిలి సోంపెల్లి కళ,
సహాయ కార్యదర్శి సింగపురపు శాంతమ్మ, వృద్ధుల గ్రామ కమిటీ అధ్యక్షులు సింగారపు జెన్నయ్య, అధికార ప్రతినిధిలి సోంప్పెల్లి దుర్గయ్య, ఉపధ్యక్షులు సోంపెల్లి చిన్న కొమురయ్య, ప్రధాన కార్యదర్శిలి మండల సారయ్య, కమిటీ సభ్యులు పెండ్యాల రాజయ్య, బుర్రి రఘుపతి, మారకగోని యాదమ్మ, చేపూరి కొమ్మలు, బక్కర నిర్మల, వడికారి ప్రకాష్, మండల సారయ్య, ఊరటి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మురికి కూపంలో అశోక్ నగర్ కొత్త కాలనీ..

- పారిశుద్ధ్యం మరచిన అధికారులు....
- కాలనీలో సమస్యలపై పర్యటించిన సిపిఎం బృందం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జూలై 25,**తక్షణమే అశోక్ నగర్ కొత్త కాలనీలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు అన్నారు. సిపిఎం 14 వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో పార్టీ పట్టణ సిపిఎం బృందం సమస్యలపై పర్యటన చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత అనేక పర్యాయాలు గ్రామ పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. అశోక్ నగర్ కొత్త కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని గత అనేక నెలలుగా డ్రైనేజీ పూడిక తీయకపోవడం తో పిచ్చి మొక్కలు, పిచ్చి చెట్లు పెరిగి అడవిని తలపిస్తున్నాయని అన్నారు. దోమలు విపరీతంగా పెరిగి డెంగ్యూ మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మారుమూల కాలనీల పట్ల అధికారులు వివక్షత వీడాలని, పేదల నివాస ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. తక్షణమే అశోక్ నగర్ కొత్త కాలనీలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పారిశుధ్యం చేపట్టాలని, దోమల మందు పిచికారి చేయాలని, బ్లీచింగ్ చల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకట రామారావు, పి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, చాట్ల శ్రీనివాస్, అజయ్ కుమార్, కనక శ్రీ, శాఖ కార్యదర్శి గోవర్ధన ఝూన్సీ స్థానిక నాయకులు చెన్నూరి వెంకటరమణ జానకమ్మ, హైమావతి, లంబు రమణ, వై పూర్ణిమ, మునీశ్వరరావు, సాంబ, 17వ వార్డు జోన్ కన్వీనర్ డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలోని ప్రజలారా పొగాకు కు దూరంగా ఉండండి

**సీకే న్యూస్ జులై 25 శుక్రవారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**స్థానిక ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో "సోషల్ సైన్స్ క్లబ్"ఆధ్వర్యంలో పాఠశాల సాంఘిక ఉపాధ్యాయులు రామకృష్ణ సమన్వయకర్తగా , "పొగాకు నో చెప్పండి "అనే అంశాల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో కీలకోపన్యాసం చేసిన పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ, పొగాకు సేవనం వల్ల చెడు ప్రభావాలు, ప్రమాదాల గూర్చి విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు ఈ కార్యక్రమం తోడ్పడుతుంది అన్నారు. పొగాకు రహిత సమాజం నిర్మాణానికి విద్యార్థులను సన్నద్ధం చేయుటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పొగాకు రహిత సమాజం వైపు పాఠశాల సవాల్ (ది స్కూల్ ఛాలెంజ్ టు వర్డ్స్ టుబాకో ఫ్రీ జనరేషన్ )కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల సృజనాత్మక వ్యక్తీకరణ ప్రోత్సహించేందుకు, విద్యార్థుల నేతృత్వంలో వారి కార్యకలాపాల ద్వారా సమాజ మద్దతుకు ర్యాలీలు, స్లోగన్లు మార్కార్డ్ నాటకం పెయింటింగ్, కవితా రచన లాంటి పోటీలు నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత ,సురేష్, పద్మజ ,రాజమ్మ ,కిరణ్మయి పాల్గొన్నారు.



# విద్యార్థులు పట్టుదలతో చదువు పై దృష్టి పెడితే ఏదైనా సాధించవచ్చు..

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- మన జీవితం ఎలా వుండాలనేది మనపైనే ఆధారపడి ఉంటుంది.
- ఇంటర్ తో పాటు పోటీ పరీక్షలపై విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి
- నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/నేలకొండపల్లి, జూలై -25:** మన జీవితం ఎలా ఉండాలనేది మన పైనే ఆధారపడి ఉంటుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం తనిఖీ చేశారు. కళాశాల పరిసరాలను తిరిగి ప్రహరీగోడ నిర్మాణంతో పాటు విద్యార్థులకు కల్పించవలసిన సౌక్యరాలకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్, ఆధికారులను ఆదేశించారు. అనంతరం తరగతి గదిలో జరుగుతున్న విద్యా బోధనను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ తాను ప్రభుత్వ విద్యనే అభ్యసించి అనుకున్న లక్ష్యాన్ని సాధించానని కలెక్టర్ హితబోధ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇంటర్ బోర్డు పరీక్షలతో పాటు విద్యార్థులు జేఈఈ, నీట్ వంటి ప్రవేశ పోటీ పరీక్షలకు కూడా సమాంతరంగా సన్నద్ధం కావాలని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్నాం, మనం పోటీ పరీక్షలో రాణిస్తామో లేదో అనే అనుమానాలను విద్యార్థులు పూర్తి స్థాయిలో మైండ్ నుంచి తీసివేయాలని కలెక్టర్ తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ చెప్పిన పాఠాలను శ్రద్ధగా వింటూ సిలబస్ రెగ్యులర్ గా చదువుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని, పోటీ పరీక్షల్లో రాణించడం వల్ల మంచి కళాశాలలో సీటు లభిస్తుందని, ఉజ్వల భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.

పోటీ పరీక్షలు రాయడం వల్ల తనకు బిట్స్ బిలానీ వంటి గొప్ప విద్యా సంస్థల్లో సీటు లభించిందని, అక్కడ చదివిన తర్వాత తన కెరీర్ చాలా అభివృద్ధి చెందిందని అన్నారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను వారం రోజులలో అందుబాటులో పెడతామని తెలిపారు.

విద్యార్థులు తమ సమయం రీల్స్ చూస్తూ వృథా చేయకుండా, కాన్సెప్ట్ లను నేర్చుకోవడంలో శ్రద్ధ పెట్టాలని, ఇంటర్నెట్ నుండి కూడా మనం విద్య నేర్చుకోవచ్చని అన్నారు. పట్టుదలతో విద్యార్థులు సమయాన్ని సానుకూలంగా వినియోగిస్తే గొప్ప విజయాలు సాధించగలుగుతారని, విద్యార్థులకు అవసరమైన సంపూర్ణ సహాయ, సహకారాలు ప్రభుత్వం తరపు నుండి అందిస్తామని అన్నారు.

ఒత్తిడిని తట్టుకున్న తరువాతే వజ్రం తయారు అవుతుందని, అదే విధంగా మనకు కష్టం వచ్చినప్పుడు కుంగిపోకుండా ధైర్యంగా నిలబడితే విజయం సాధ్యం అవుతుందని అన్నారు. జూనియర్ కళాశాల తరగతులను మిస్ కావద్దని కలెక్టర్ సూచించారు.

మన జీవితంలో జరిగే ప్రతి విషయానికి మనదే బాధ్యత అవుతుందని అన్నారు. ఉపాధ్యాయుల బోధన, సూచనలు అనుసరించి బాగా చదువుకుంటే గొప్ప భవిష్యత్తు సొంతం అవుతుందని అన్నారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట నేలకొండపల్లి మండల తహసీల్దారు వెంకటేశ్వర్లు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టి జె యు జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా





**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన తిరుమల ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా.

అనంతరం ల్యాబ్ ఇంచార్జి అవిశెట్టి మధుకు శుభాకాంక్షలు తెలిపారు.

వారితోపాటు టి జె యు మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు , టి జె యు జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్, టి జె యు జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సుమలత, టి జె యు మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ మార్కెట్ యార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహణ.

- ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జులై 25.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గ్రామాలు ప్రొద్దుటూరు గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ సమక్షంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు నిర్వహించినారు, వెదుళ్ళగూడెం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటరెడ్డి సమక్షంలో కమిటీ సభ్యుల సామీక్షంలో అభివృద్ధి పనులు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించినారు, మందపురం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు నవీను మాజీ సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి సమక్షంలో ఐదు లక్షల సిసి రోడ్లు ప్రారంభించారు, నాతాళ్ల గూడెం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు బాలరాజు మాజీ సర్పంచి ఉల్లిపే మల్లేశం సమక్షంలో 20 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభించారు, అక్కంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్ రెడ్డి సమక్షంలో శంకుస్థాపన చేసినారు, వలిగొండ మార్కెట్ యార్డ్ లో చైర్మన్ బీమా నాయక్ వైస్ చైర్మన్ మరియు,అధికారి లక్ష్మి మేడం సిబ్బంది సమక్షంలో ఒక కోటి 14 లక్షల రూపాయల షెడ్డు 5 గదుల షట్టర్లు కు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన నిర్వహించినారు, ఈ కార్యక్రమంలో మండల నాయకులు నూతి రమేషు గరిసే రవి వాకిటి అనంతరెడ్డి పాశం సత్తిరెడ్డి కాసుల వెంకన్న బత్తిని సహదేవు కొండూరు భాస్కరు బద్దం సంజీవరెడ్డి బత్తిని లింగయ్య ఐటి పాముల రవీందర్ చెరుకు శివయ్య గౌడ్ ఈతాప రాములు శిలుముల సత్తిరెడ్డి గుర్రం లక్ష్మారెడ్డి మై సోలా ప్రవీణ్ మరియు అన్ని గ్రామాల నుండి గ్రామ శాఖ అధ్యక్షులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- వర్షాకాలం దృష్టా ఆరోగ్య కేంద్రాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి
- మహిళలకు అవగాహన కల్పించి ప్రాథమిక ఆర్యోగ కేంద్రాల్లో ప్రసవాలు జరిగేలా చర్యలు
- నేలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూలై -25:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టర్, నేలకొండపల్లి మండల కేంద్రంలో శుక్రవారం పర్యటించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ హెూమియో వైద్యశాల, తెలంగాణ వైద్య ప్రధాన పరిషత్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్, యునాని వైద్యశాలను తనిఖీలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీ, పరీక్ష గది, ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాథమిక వైద్య సేవలు, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణ, ప్రజలకు అందించనున్న చికిత్సలు, క్యాజువాలిటీ, ఓపీ సేవలు, ల్యాబ్ లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, సి.హెచ్.ఓ, కంటి, దంత పరీక్షలు చేయు గది, ఎన్.సి.డి. క్లీనిక్, మహిళ, పురుషుల ప్రత్యేక ఇన్ పేషంట్ వార్డ్ లను పరిశీలించారు. అసుపత్రిలో పేషంట్ వార్డులో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ ఆరోగ్య పరిస్థితి, కేంద్రంలో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.

ల్యాబ్ లో ఏ ఏ రకాల పరీక్షలు, రోజుకు ఎన్ని చేపడుతున్నవి, కేంద్రంలో చేస్తున్నవి, సాంపిల్స్ జిల్లా కేంద్రానికి పంపుతున్న వివరాలను స్వయంగా కంప్యూటర్ లో పరిశీలించారు. కిట్లు అందుబాటులో ఉన్న అత్యవసర పరీక్షలు కేంద్రంలోనే చేపట్టాలన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ఆసుపత్రిలో అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు.

జర్వం, ఏదైనా లక్షణాలు గల ప్రతి ఒక్కరికీ నిర్ధారణ పరీక్షల నిర్వహించాలని అన్నారు.

జిల్లాలో అధికంగా సీజేరియన్ ఆపరేషన్లు జరుగుకుండా, వాటిని తగ్గించేందుకు ఆశాలు, వైద్యులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మొదటి కాన్పు మహిళలకు మొదటి నుంచి సాధారణ ప్రసవాలు వైపు ప్రోత్సాహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు అధికంగా జరిగేలా చూడాలని అన్నారు.

కలెక్టర్ తనిఖీల సందర్భంగా నేలకొండపల్లి మండల తహసీల్దారు వెంకటేశ్వర్లు, వైద్య అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించిన ఎమ్మెల్యే.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జులై 25.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గ్రామాలు ప్రొద్దుటూరు గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ సమక్షంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు నిర్వహించినారు, వెదుళ్ళగూడెం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటరెడ్డి సమక్షంలో కమిటీ సభ్యుల సామీక్షంలో అభివృద్ధి పనులు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించినారు, మందపురం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు నవీను మాజీ సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి సమక్షంలో ఐదు లక్షల సిసి రోడ్లు ప్రారంభించారు, నాతాళ్ల గూడెం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు బాలరాజు మాజీ సర్పంచి ఉల్లిపే మల్లేశం సమక్షంలో 20 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభించారు, అక్కంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్ రెడ్డి సమక్షంలో శంకుస్థాపన చేసినారు, వలిగొండ మార్కెట్ యార్డ్ లో చైర్మన్ బీమా నాయక్ అధికారి లక్ష్మి మేడం సిబ్బంది సమక్షంలో ఒక కోటి 14 లక్షల రూపాయల షెడ్డు 5 గదుల షట్టర్లు కు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన నిర్వహించినారు, ఈ కార్యక్రమంలో మండల నాయకులు నూతి రమేషు గరిసే రవి వాకిటి అనంతరెడ్డి పాశం సత్తిరెడ్డి కాసుల వెంకన్న బత్తిని సహదేవు కొండూరు భాస్కరు బద్దం సంజీవరెడ్డి బత్తిని లింగయ్య ఐటి పాముల రవీందర్ చెరుకు శివయ్య గౌడ్ ఈతాప రాములు శిలుముల సత్తిరెడ్డి గుర్రం లక్ష్మారెడ్డి మై సోలా ప్రవీణ్ మరియు అన్ని గ్రామాల నుండి గ్రామ శాఖ అధ్యక్షులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## తల్లాడ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన అదనపు కలెక్టర్ శ్రీజ, డిఎంహెచ్ వో కళావతి భాయ్..



**తల్లాడ జులై 25 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ, జిల్లా వైద్య అధికారి కళావతి భాయ్ శుక్రవారం సందర్శించారు. అనారోగ్యంతో మృతిచెందిన యోగా ట్రైనర్ కందుల శ్రీదేవి మృతిపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ల్యాబును వారు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం డాక్టర్ ప్రాథమిక వైద్యులు రత్న మనోహర్ ను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా శ్రీదేవి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట డిప్యూటీ డిఎంహెచ్ వో సీతారాం, ఎంపీడీవో సురేష్ బాబు, తల్లాడ మేజర్ పంచాయతీ కృష్ణారావు, తదితరులు ఉన్నారు.

## భూ భారతి దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేయాలి..

అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూలై-25:** భూ భారతి క్రింద భూ సమస్యల పరిష్కారానికి స్వీకరించిన దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.

అదనపు కలెక్టర్ కామేపల్లి, సింగరేణి మండలాల తహసీల్దార్ కార్యాలయాలను శుక్రవారం తనిఖీ చేసి, రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. దరఖాస్తులకు సంబంధించి భూ భారతి ఆన్లైన్ పోర్టల్ లో నోటీసుల జారీ చేయాలన్నారు. భూ భారతి పోర్టల్ నియమ నిబంధనల మేరకు దరఖాస్తులపై పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. దరఖాస్తులకు నోటీసులు జారీ, ఆన్లైన్ నమోదు ప్రక్రియ పై అదనపు కలెక్టర్, అధికారులకు సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా కామేపల్లి, సింగరేణి మండల తహసీల్దార్లు సిహెచ్. సుధాకర్, ఏ. రమేష్, అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## భారీ వర్షాలతో అప్రమంతంగా ఉండాలి



ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ( వెంకటేష్).జూలై 25,**

రాష్ట్రవ్యాప్తంగా గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగి పొర్లుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నందున, కాలినడకన లేదా వాహనాలతో ప్రయాణించే ప్రజలు అప్రమంతంగా ఉండాలని ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు . వాతావరణ శాఖ హెచ్చరికలు నేపథ్యంలో నియోజవర్గంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

వరదలు సంభవించే ప్రాంతాలను గుర్తించి అక్కడ నివసిస్తున్న ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు . వరద ప్రవాహ సమయంలో కాలవల , చెరువుల వద్దకు వెళ్ళొద్దని సూచించారు .

## గణంగా జిల్లా రైస్ మిల్లర్ సంఘం అధ్యక్షులు మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బోయిన రమేష్ గారి జన్మదిన వేడుకలు



**సీ కే న్యూస్,కోటబొమ్మాళి, శ్రీకాకుళం జిల్లా,ప్రతినిధి,(జామి గోవిందరావు).**

కోటబొమ్మాళి మండల సీనియర్ టీడీపీ నాయకులు మరియు జిల్లా రైస్ మిల్లర్ అధ్యక్షుడు శ్రీ బోయిన రమేష్ గారి జన్మదిన వేడుకలు గురువారం జూలై 24 న చాలా ఆర్భాటంగా జరిగాయి.చాలా మంది రమేష్ గారి ఇంటి దగ్గర టీడీపీ కార్యకర్తలు,కోటబొమ్మాళి లో ప్రముఖ వ్యాపార వేత్తలు,ప్రజలు రమేష్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కార్యకర్తలు టీడీపీ పార్టీ కార్యాలయంలో బోయిన రమేష్ గారి జన్మదిన వేడుకలు అంగరంగ వైభంగా జరిపారు.రమేష్ గారు అందరి ఎదుట కేక్ కటింగ్ చేశారు.ఇందులో ప్రముఖ వ్యాపార వేత్త మరియు టీడీపీ సీనియర్ నాయకులు బోయిన గోవిందరాజులుగారు, మిల్లర్ సంఘం సభ్యులు,ప్రముఖ వ్యాపార వేత్తలు, వైశ్య సంఘం గ్రూప్ సభ్యులు అయిన కోరాడ ప్రతాప్ గుప్తా మరియు వారి సభ్యులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# డి ఆర్ యస్ కాలేజీలోఎన్ సి సి విద్యార్థులకు ర్యాంకుల ప్రదానం




సి కె న్యూస్ ప్రతినిధి:ఖమ్మం జిల్లా కేంద్రంలోని డి ఆర్ యస్ కాలేజ్ నందు ఎన్ సి సి లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 11 బెటాలియన్ కల్నల్ సంజయ్ భద్ర విద్యార్థులకు ర్యాంకు లను అందజేశారు డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న జి మనోజ్ కుమార్ సీనియర్ అండర్ (ఆఫీసర్ యస్ యు ఓ) ర్యాంకు సాధించగా బి స్వర్ణజిత్, సి హెచ్ చందన జూనియర్ అండర్ ఆఫీసర్ ర్యాంకు ను సాధించారు

ర్యాంక్స్ సాధించిన క్యాడట్స్ ని కళాశాల కరస్పాండెంట్ వి మోహన్ రెడ్డి మరియు ఛైర్పర్సన్ వి శోభ రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ టి. నాగేశ్వరరావు ,ఏ ఓ బి. వెంకటకృష్ణ కళాశాల ఎన్ సి సి సీటీఓ ఐ విజయ్ కుమార్ టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థులను అభినందించారు

# ఇంటింటికి కొనసాగుతున్న సుపరిపాలన తొలి అడుగు.



దేవనకొండ జూలై 25 సి కే న్యూస్ పేదల అభ్యున్నతి, రాష్ట్ర అభివృద్ధికై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం పనిచేస్తున్నారని టిడిపి సీనియర్ నాయకంటి రాజశేఖర్ , మాజీ ఎంపిటిసి ఆకుల వీరేష్ అన్నారు. శుక్రవారం ఆలూరు ప్రోగ్రాం కోఆర్డినేటర్లు ఎంపీ బస్తిపాటి నాగరాజు, పూల నాగరాజు టిడిపి ఆలూరు ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 254,258 బూత్లలో ఇంటింటికి తిరుగుతూ టీడీపీ నాయకులు ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు.ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాలనపై అవగాహన కల్పించారు. ప్రజలకు మేలు చేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు మస్తాన్, కుక్కల తిమ్మయ్య, మండల మైనార్టీ అధ్యక్షులు నగిరిసుభాన్ భాష, పిండం చాంద్ భాషా అజీమ్, మోదీన్, మురళి, రాముడు, గంపరాజు తదితరుల పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ దేవాలయంలో నూతన నాగదేవత విగ్రహ ప్రతిష్టాపన

- నాగుల చవితి ప్రత్యేక పూజలు జరగనున్నాయి
- పూజారి చిలువేరు కొముర‌య్య, కొమ్మలు




నర్సంపేట సి కే న్యూస్ స్థానిక పట్టణంలోని ముత్యాలమ్మ దేవాలయంలో శ్రావణమాస పర్వదినాన దేవాలయ ప్రాంగణంలో నాగదేవత విగ్రహా పక్కన ఏకశిలాతో తయారుచేసిన నూతన నాగదేవత విగ్రహాన్ని శుక్రవారం రోజున గుడి పూజారులు ప్రతిష్టాపించారు. అనంతరం గుడి పూజారులు చిలువేరు కొమ్మాలు కొమురయ్య, కుమారస్వామి, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... నాగుల చవితి సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు జరుగుతాయని నర్సంపేట పట్టణంలోని ప్రజలందరూ.. నాగుల చవితి వేడుకలో పాల్గొని వారి కృపకు పాత్రులు కావాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో.. గౌరయ్య, లింగన్న, రాజు, లింగాల విజయ్, సంగెపు అమర్.. భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఫీవర్ కేసును వైద్య సిబ్బంది ఫాలో అప్ చేయాలి...

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతంలో ఫీవర్ సర్వే నిర్వహణ
- సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల పై సమీక్షించిన అదనపు కలెక్టర్




సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూలై -25: ప్రతి ఫీవర్ కేసును వైద్య సిబ్బంది ఫాలో అప్ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.

కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, శుక్రవారం సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల వ్యాప్తి అరికట్టేందుకు పారిశుద్ధ్య నిర్వహణ చాలా కీలకమని అన్నారు. మండలంలో వైద్య అధికారి, ఎంపిడిఓ, ఎంపిఓ సమన్వయంతో పని చేయాలని, క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు ఫీల్డ్ లెవల్ అందుబాటులో ఉండాలని అన్నారు.

సీజనల్ వ్యాధులు లక్షణాలు గల వారికి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, వ్యాధికి గురైన వారికి చికిత్స అందించడంతో పాటు ఆ ప్రాంతంలో ఫీవర్ సర్వే నిర్వహించాలని, ఆ ప్రాంతంలో 150 ఇండ్లకు అన్ని వైపులా ఫాగింగ్ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

ప్రతి ఆశా కార్యకర్త వద్ద 20 ఆర్.టి.జి. నిర్ధారణ కిట్లను అందించాలని, ఫీవర్ సర్వే సమయంలో లక్షణాలు గల వారికి క్షేత్ర స్థాయిలో పరీక్షలు నిర్వహించేలా చూడాలని అన్నారు. ఆశా కార్యకర్తలు గ్రామాలలో ఎక్కడ గుంతలు, నీటి నిల్వ ఉన్నచోట్ల దోమలు వ్యాప్తి కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

జిల్లాలో డెంగ్యూ పాజిటివ్ కేసు ప్రైవేట్ ఆస్పత్రిలో నమోదైన మనకు సమాచారం అందేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి ఆసుపత్రి ఔట్ పేషెంట్ లో నమోదయ్యే ఫీవర్ కేసులను ఈ.పి.హెచ్.ఎం.ఎస్. పోర్టల్ లో నమోదు చేయాలని, ఫీవర్ కేసులను ఏ.ఎన్.ఎం. లు ఫాలో అప్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.

లోతట్టు ప్రాంతాలలో రెగ్యులర్ గా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని అన్నారు. డెంగ్యూ నిర్ధారణ జరిగిన ప్రతి పేషంట్ కు అవసరమైన చికిత్స కట్టుదిట్టంగా అందించాలని అన్నారు. పి.హెచ్.సి వద్ద అవసరమైన మందులు, లిక్విడ్స్ అందుబాటులో పెట్టాలని అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్యనిర్వహణకు స్థానిక సంస్థల అధికారులు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని, ప్రతి రోజూ పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని అన్నారు. రోడ్లపై నీరు నిల్వ ఉండే డ్రైనేజీలు, ఇతర గుంతలలో పెద్ద ఎత్తున ఆయిల్ బాల్స్ వేయాలని అన్నారు.

రాబోయే 2 వారాల్లో ప్రతి గ్రామపంచాయతీ ఓ.హెచ్.ఎస్.ఆర్. దగ్గర పరీక్షలు నిర్వహించాలని అన్నారు. వాటర్ ట్యాంకర్ లను రెగ్యులర్ గా శుభ్రం చేయాలని, త్రాగునీటి క్లోరినేషన్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో కలుషిత త్రాగునీటి సంబంధిత సమస్యలు ఎక్కడా రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

జిల్లాలో ఉండే విద్యా సంస్థల్లో పారిశుధ్య నిర్వహణకు స్థానిక సంస్థలు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో రెగ్యులర్ హెల్త్ చెకప్ నిర్వహించాలని అన్నారు. సీజనల్ వ్యాధులు అరికట్టడంలో ఎక్కడైనా నిర్లక్ష్యం వహిస్తే కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు.

ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, డీపీఓ ఆశాలత, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్,డిప్యూటీ సిఈఓ నాగపద్మజ, డివిజనల్ పంచాయతీ అధికారులు, ఆసుపత్రి సూపరింటెండెంట్లు,ఎంపీడీఓలు, వైద్య అధికారులు, ఎంపీఓలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సంస్కృతిలో గంగా-జమునా సంగమం వంటి నాయకుడు - బందారు దత్తాత్రేయ



శేరిలింగంపల్లి: సి కే న్యూస్ శుక్రవారం ఉదయం, హర్యానా మాజీ గవర్నర్ బందారు దత్తాత్రేయ నల్లకుంట కూరగాయల మార్కెట్‌లో గల మాజీ ఛైర్మన్, తెలంగాణ బీసీ కమిషన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు నివాసానికి స్వయంగా వచ్చి తన ఆత్మకథ పుస్తకాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ, "డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు నిబద్ధతతో పనిచేసిన బీసీ ఉద్యమకారుడు, బీసీ వర్గాల మేధావి. బిసి కమిషన్ ఛైర్మన్‌గా వకుళాభరణం చేసిన సేవలు గొప్పవి" అని అన్నారు.

డా. వకుళాభరణం మాట్లాడుతూ, "దత్తాత్రేయ హైదరాబాద్ సంస్కృతిలో గంగా-జమునా సంగమం వంటి విలువలతో జీవించే రాజకీయ నాయకుడిగా ఉన్నారని ఆయనను కొనియాడారు. అలాంటి వ్యక్తి మా ఇంటికి స్వయంగా రావడం మా కుటుంబానికి గౌరవదాయకమైన క్షణం" అని తెలిపారు.

ఈ సందర్భంగా దత్తాత్రేయ వకుళాభరణం దంపతులను శాలువాతో సత్కరించి, శ్రీకృష్ణ కాంస్య విగ్రహం మరియు తన ఆత్మకథ పుస్తకాన్ని అందజేశారు. వకుళాభరణం కూడా దత్తాత్రేయకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో డా. వకుళాభరణం సతీమణి సుధా శ్రీ, కుమారుడు ప్రహల్లాద్ పాల్గొన్నారు. అనంతరం దత్తాత్రేయ కుటుంబ సభ్యులతో సుమారు గంటసేపు స్నేహపూర్వకంగా ముచ్చటించారు.

# కట్టుకున్న భర్తే ఆమె పాలిట కాలయముడయ్యాడు...

**పుట్టినరోజు వేడుకలో అందరూ చూస్తుండగానే దాడి..**



ఎల్బీనగర్/ అబ్దుల్లాపూర్మెట్, సి కే న్యూస్ బంధువుల పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న భార్యను అందరూ చూస్తుండగానే కత్తితో పొడిచి చంపాడు. తీవ్ర రక్త స్రావంతో ఆమె అక్కడి కక్కడే దుర్మరణం చెందింది. ఈ ఘటన నగర శివారు అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బీసీకాలనీ గురువారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ కు చెందిన శ్రీనివాస్ సూర్యాపేటకు వలస వచ్చి అక్కడే ఉంటూ అదే ప్రాంతానికి చెందిన కళమ్మను, ఆ తర్వాత ఆమె సొంత చెల్లెలు సమ్మక్కను పెళ్లి చేసుకున్నాడు. శ్రీనివాస్ సూర్యాపేటలో ఇనుప సామాన్ల దుకాణంలో పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. సమ్మక్క (45), శ్రీనివాస్ మధ్య కొంతకాలంగా గొడవలు జరుగుతూ వచ్చాయి. ఇటీవల మరోసారి గొడవ జరుగడంతో కుల సంఘాల మధ్య పంచాయతీ పెట్టినట్లు తెలిసింది. దాంతో 15 రోజుల క్రితం శ్రీనివాస్ ను వదిలేసి అబ్దుల్లాపూర్మెట్ లోని బీసీ కాలనీకి వచ్చి అద్దెకు ఉంటోంది. అయితే, గురువారం రాత్రి అదే కాలనీలో ఉంటున్న సమ్మక్క బంధువుల ఇంట్లో పుట్టినరోజు వేడుకకు హాజరైంది. తనను వదిలేసి వచ్చిందన్న కోపంతో రగిలిపోయిన శ్రీనివాస్ అబ్దుల్లాపూర్మెట్కు వచ్చి పుట్టిన రోజు వేడుక జరుగుతున్న బంధువుల ఇంటికెళ్లాడు. కేక్ కట్ చేస్తున్న సమయంలో అందరూ చూస్తున్న సమయంలో శ్రీనివాస్.. సమ్మక్కను ఎడమ భుజంపై కత్తితో రెండుసార్లు పొడిచాడు. దీంతో ఆమె అక్కడిక్కడే ప్రాణాలు విడిచింది. అనంతరం శ్రీనివాస్ కత్తిని తీసుకుని బైక్ పై పారిపోయాడు. ఎల్బీనగర్ అడిషనల్ డీసీపీ కోటేశ్వరరావు, వనస్థలిపురం ఏసీపీ కాశీరెడ్డి, అబ్దుల్లాపూర్మెట్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి, ఎస్ఐలు మాధవ రావు, కరుణాకర్ రెడ్డిలు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# గూడూరు మండలానికి వంద టన్నుల యూరియా

సి కే న్యూస్ :గూడూరు మండలంలో శుక్రవారం రోజున యూరియా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గూడూరుకు 40 టన్నులు , ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అపరాజుపల్లి 20టన్నులు అగ్రోస్ రైతు సేవా కేంద్రం గూడూరు 20 టన్నులు రైతు సేవా కేంద్రం గాజులగట్టు 20 టన్నులు మొత్తం కలిపి మండలానికి 100 టన్నుల యూరియా శుక్రవారం రోజున సరఫరా చేయడం జరిగింది రోజువారీగా సెంటర్లకు యూరియా వస్తుందని రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని కృత్రిమ కొరత సృష్టించవద్దని అందరికీ యూరియా బస్తాలు అందుబాటులో ఉంటాయని గూడూరు మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మలిక్ తెలిపారు

# సిపిఐ పార్టీ మండల నూతన కమిటీ ఎన్నిక..

- సిపిఐ పార్టీ మండల కార్యదర్శిగా కావలి సురేష్ ఎన్నిక...
- సహాయకార్యదర్శులుగా జంగిలి ప్రవీణ్, శివరాల సూర్యం..
- ఇబ్రహీంపట్నం మండల సమావేశంలో కావలి సురేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న సిపిఐ మండల కమిటీ..

ఇబ్రహీంపట్నం, సి కే న్యూస్ భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) మండల నూతన కార్యదర్శిగా కావలి సురేష్ ని ఆ పార్టీ మండల మహా సభలో ఎన్నుకున్నారు. నిన్న ఇబ్రహీంపట్నం కేంద్రంలోని ఎన్ఆర్ గార్డెన్ లో సిపిఐ పార్టీ 11వ మండల మహాసభలు నిర్వహించారు. ఈ మేరకు జరిగిన నూతన మండల కమిటీ ఎన్నికలో మండల కార్యదర్శిగా కావలి సురేష్ ని మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కావలి సురేష్ మాట్లాడుతు తనపై నమ్మకంతో మండల కార్యదర్శిగా ఎన్నుకున్న మండల కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. సిపిఐ పార్టీకి ఎంతో చరిత్ర ఉన్నదని అన్నారు. కమ్యూనిస్ట్ లు నిరంతరం పేద ప్రజలకోసం అహర్నిశలు పోరాడతారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో భూమి కోసం కమ్యూనిస్ట్ లు చేసిన పోరాటం మార్వాలేనిది అని అన్నారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నో భూ పోరాటాలు చేసి నిరుపేదలకు భూములను, ఇంటి పట్టాలను పంచిన చరిత్ర ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సిపిఐ పార్టీ పోరాటం మరువలేనిది అని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో పొత్తు ఉన్న ప్రజల కోసం పోరాటంలో రాజి లేదని అన్నారు. పేద ప్రజలకు ఎ కష్టం వచ్చిన ముందుగా గుర్తుకు వచ్చేది కమ్యూనిస్టులే అని అన్నారు. పేదరిక నిర్మూలనకు, పేద వారికి భూమి, ఇంటి స్థలం కోసం సిపిఐ పార్టీ తరపున శక్తివంచన లేకుండా పనిచేస్తానని అన్నారు. రాబోయే సంస్థగథఎన్నికల్లో సిపిఐ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకోవటానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు కావలి నర్సింహా,ఏఐటీయూసీ నాయకులు ఒరిగంటి యాదయ్య, సిపిఐ నాయకులు నిలమ్మ, శివరాల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## డెడ్ బాడ్ డోర్ డెలవరీ కేసు.. ఎమ్మెల్సీ అనంతబాబుకు మరో షాక్



వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబుకు మరో షాక్ తగిలింది. అనంత బాబు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసును మరో మారు విచారించాలని రాజమండ్రి ఎస్సీ, ఎస్టీ న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపై స్టే విధించాలని ఎమ్మెల్సీ వేసిన పిటిషన్ ను హైకోర్టు తిరస్కరించింది. దీంతో డ్రైవర్ హత్య కేసుపై సిట్ విచారణకు ఉన్నత న్యాయస్థానం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లైంది. 2022లో జరిగిన హత్య కేసులో ఎమ్మెల్సీ అనంతబాబు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అప్పట్లో అరెస్టు అయిన అనంతబాబు ప్రస్తుతం బెయిలుపై ఉన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డ్రైవర్ హత్య కేసుపై మళ్లీ సమగ్ర విచారణకు నిర్ణయించింది. దీనిపై కోర్టు అనుమతి కోసం పిటిషన్ దాఖలు చేసింది. ప్రభుత్వ పిటిషన్ పై విచారణ జరిపిన రాజమండ్రి ఎస్సీ, ఎస్టీ కోర్టు సానుకూలంగా స్పందించింది. డ్రైవర్ హత్య కేసుపై సిట్ వేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ 90 రోజుల్లో చార్జిషీటు దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో అనంతబాబు బెయిలు రద్దు అయ్యే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. మరోవైపు ఎస్సీ, ఎస్టీ కోర్టు తీర్పుపై ఆందోళన చెందిన అనంతబాబు స్టే ఇవ్వాలంటూ హైకోర్టును ఆశ్రయించారు. అయితే రాజమండ్రి కోర్టు తీర్పుపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు అంగీకరించలేదు. ఫలితంగా ఎమ్మెల్సీ అనంతబాబు మరోమారు విచారణ ఎదుర్కోనున్నారు. గత ప్రభుత్వంలో ఈ హత్యోదంతం చోటుచేసుకోగా, బాధిత కుటుంబానికి న్యాయం జరగలేదని ప్రస్తుత కూటమి ప్రభుత్వం భావిస్తోంది. డ్రైవర్ హత్యపై పున:విచారణ చేపడతామని ఎన్నికల్లో కూటమి నేతలు హామీ ఇచ్చారు. ఆ మేరకు హతుడి తల్లి ఫిర్యాదుతో కేసును రీ ఓపెన్ చేసేందుకు చట్టబద్ధమైన చర్యలు తీసుకున్నారు. ఈ పరిణామం వైసీపీకి రాజకీయంగా ఇరకాటమే అంటున్నారు. హత్యోదంతం వెలుగుచూసిన వెంటనే వైసీపీ నుంచి అనంతబాబును సస్పెండ్ చేశారు. అయితే కొన్నాళ్లకే ఆయనను తిరిగి పార్టీలోకి తీసుకున్నారు. దీంతో అనంతబాబుపై ఉన్న కేసు వైసీపీని రాజకీయంగా డామేజ్ చేసిందనే విశ్లేషణలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో కేసును మళ్లీ విచారించాలని ప్రభుత్వం నిర్ణయించడంపై వైసీపీ స్పందన ఎలా ఉండబోతోందో చూడాల్సివుంది.

## భూమనకు మరో ఉచ్చు.. ఏం జరిగింది?

వైసీపీ నాయకుడు, తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డిపై తిరుమల తిరుపతి దేవస్థానం.. ఇప్పటికే రెండు కేసులు పెట్టింది. హిందూ ధర్మాన్ని ఆయన రెచ్చగొడుతున్నారని, తిరుమల పవిత్రతకు భంగం వాటిల్లేలా చేస్తున్నారని ఒక కేసు పెట్టింది. తర్వాత.. అలిపిరిలోని గోశాలలో గోవులు చచ్చిపోతు న్నాయనిరెండు మాసాల కిందట భూమన యాగీ చేశారు. దీనిపై అధికారులు తక్షణమే వివరణ ఇచ్చారు. అప్పట్లో మరో కేసు నమోదైంది. గోశాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని కేసు పెట్టారు.

ఇక, ఇప్పుడు రెవన్యూ అధికారులు రంగంలోకి దిగారు. భూమనకు ఉన్న స్థిరాస్తిలో కొంత భాగం శ్రీకాళహస్తి దేవాలయానికి చెందిన భూములు ఉన్నాయన్నది ప్రధాన ఆరోపణ. ఆయన తిరుపతిలో కొంత భూమిని కొనుగోలు చేశారు. అయితే.. దీనిలో సమీపంలోనే ఉన్న శ్రీకాళహస్తి భూములను కూడా కలుపుకొన్నారని.. తద్వారా.. దేవుడి భూములను కబ్జా చేశారని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు అందాయి. వీటిని పరిగణనలోకి తీసుకున్న రెవెన్యూ అధికారులు మంత్రి అనగాని సత్యప్రసాద్ ముందు పెట్టారు. వీటిపై విచారణ చేయించిన.. మంత్రి.. తాజాగా కేసు నమోదుకు ఆదేశాలు ఇచ్చారు. శ్రీకాళహస్తి ఆలయానికి చెందిన భూములను భూమన కబ్జా చేశారని నిర్ధారించడంతో ఆయనపై కేసు పెట్టాలని రెవెన్యూ అధి కారులను ఆదేశించారు. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారు రెండు ఎకరాల స్థలం కబ్జా కు గురైనట్టు గుర్తించామన్నారు. దీని ప్రకారం.. సదరు సర్వే నెంబర్లతో సహా.. భూమన భూమి వివరాలను పోలీసులకు అందించారు. దీనిపై కేసు నమోదు చేయనున్నట్టు తిరుపతి డీఎస్పీ తెలిపారు. అయితే.. ఇది సివిల్ కేసు కావడంతో కోర్టు కేసు నమోదు చేసే విషయంపై ఆలోచన చేస్తున్నామన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ లొల్లి.. రేవంత్ పై మంత్రులు ఢిల్లీలో ఫిర్యాదులు




తెలంగాణ రాజకీయాల్లో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మరోసారి ప్రకంపనలు సృష్టిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. రేవంత్ రెడ్డి ఇష్టానుసారం మాట్లాడితే, ఆయన ఎవరెవరితో తిరిగారో ఆ 16 మంది పేర్లు బయటపెడతానని కౌశిక్ రెడ్డి హెచ్చరించారు. అంతేకాదు రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్, దుబాయ్, ఢిల్లీలలో ఎక్కడెక్కడ బస చేశారో తనకు అన్నీ తెలుసని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.

**మిస్ వరల్డ్ పోటీదారుల ఫోన్ల ట్యాపింగ్?**

కౌశిక్ రెడ్డి ఆరోపణల ప్రకారం.. రేవంత్ రెడ్డి ఏకంగా మిస్ వరల్డ్ పోటీదారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. ఇవి ఆరోపణలు మాత్రమే కాదని, వాస్తవాలని ఆయన నొక్కి చెప్పారు. "ఇద్దరు మంత్రులు ఈ పొట్టోడిని ఇంకా ఎన్ని రోజులు భరించాలి అని ఫోన్‌లో మాట్లాడుకున్నది రేవంత్ రెడ్డి ట్యాప్ చేసి విన్నాడు" అని కౌశిక్ రెడ్డి వెల్లడించారు. అంతేకాదు ఆ ఇద్దరు మంత్రుల్లో ఒకరిని ఇంటికి పిలిపించుకొని, తనను ఎందుకు భరించాలి అనుకుంటున్నారని రేవంత్ రెడ్డి ప్రశ్నించారని కూడా ఆయన తెలిపారు.

**మంత్రుల నిరసన, ఢిల్లీలో లొల్లి**

రేవంత్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని మంత్రులు ఆందోళన చెందుతున్నారని, అందుకే కేబినెట్ మీటింగ్‌కు హాజరవ్వకుండా ఢిల్లీలో కూర్చున్నారని పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వంలో ఉన్న తమ ఫోన్లు కూడా రేవంత్ రెడ్డి ట్యాప్ చేస్తున్నాడని మంత్రులు ఢిల్లీలో పెద్ద గొడవ చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి తెలిసి రేవంత్ రెడ్డిపై సీరియస్‌గా ఉన్నారని కౌశిక్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ ఆరోపణలు తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి మలుపు తిరుగుతాయో వేచి చూడాలి. అధికార పక్షం ఈ ఆరోపణలపై ఎలా స్పందిస్తుందో ఆసక్తికరంగా మారింది.

# నెల్లిమర్లలో కొత్త రచ్చ.. జనసేన వర్సెస్ టీడీపీ.. !




జనసేన పార్టీ ఎమ్మెల్యే, నెల్లిమర్ల శాసనసభ్యురాలు లోకం మాధవి వ్యవహారం మరోసారి రాజకీయంగా చర్చకు వచ్చింది. గత ఎన్నికల్లో తొలిసారి విజయం సాధించిన లోకం మాధవి ఐటీ రంగంలో వ్యాపారస్తురాలన్న విషయం అందరికీ తెలిసిందే. అమెరికా సహా స్విట్జర్లాండ్, దుబాయ్ వంటి దేశాల్లో లోకం మాధవి కుటుంబం ఐటి రంగంలో వ్యాపారాలు చేస్తున్నారు. దీంతో తరచుగా ఆమె విదేశీ పర్యటనలో ఉంటున్నారు అన్నది జనసేన వర్గాల్లోనే చర్చి నడుస్తోంది. అయితే, స్థానికంగా పనులు మాత్రం ఎవరు చేయాలన్న విషయం ఆమె చెప్పకుండా విదేశాలకు వెళ్లిపోతుండడంతో టిడిపి నాయకులు జోక్యం చేసుకుంటున్నారు.తాజాగా 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నెల్లిమర్ల నియోజకవర్గంలో గత 5 రోజులుగా చేపట్టారు. సహజంగా నెల్లిమర్ల నియోజకవర్గంలో టిడిపి బలంగా ఉంది. అయినప్పటికీ గత ఎన్నికల్లో జనసేనకు కేటాయించారు. అప్పట్లోనే రెండు పార్టీల మధ్య వివాదాలు రావడం, వీటిని చంద్రబాబు, నారా లోకేష్ జోక్యం చేసుకుని సరిదిద్దడం అందరికీ తెలిసిందే. అయినప్పటికీ వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఒకటికి రెండుసార్లు చర్చలు, సంప్రదింపుల ద్వారా ఇరు పార్టీల నాయకుల మధ్య ప్రశాంత వాతావరణ ఏర్పడేలాగా ప్రయత్నాలు అయితే జరిగాయి.

కానీ... ఈ ప్రయత్నాలు పెద్దగా ఫలించలేదు. ప్రస్తుతం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నెల్లి మర్ల నియోజకవర్గంలో చేపట్టడంతో లోకం మాధవి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. "నా నియోజకవర్గంలో మీరు ఎలా నిర్వహిస్తారు. ఇది మీ పార్టీ కార్యక్రమం. మాది కాదు." అంటూ ఆమె స్థానిక టిడిపి నాయకుల పై ఆగ్రహం వ్యక్తం చేయడం.. స్థానికంగా రాజకీయాలను వేడెక్కేలా చేసింది. ఈ విషయంపై మంత్రి అచ్చంనాయుడు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లారు.'మన పార్టీ వాళ్లు కార్యక్రమం నిర్వహిస్తే జనసేన ఎమ్మెల్యే గా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారని, దీనిపై తనకు ఫిర్యాదులు అందాయని' ఆయన చెప్పుకొచ్చారు. అయితే ఇది అంతర్గత వ్యవహారమని, పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుందామని చంద్రబాబు సర్ది చెప్పారు. కానీ వాస్తవానికి టిడిపి నాయకులు కొన్ని కొన్ని ప్రాంతాల్లోనే పర్యటించాలని తమ తమ నియోజకవర్గాలకే పరిమితం కావాలని చంద్రబాబు ఎవరికి చెప్పలేదు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించాలని, ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజలకు వివరించాలని మాత్రమే ఆయన సూచించారు. ఈ క్రమంలోనే జనసేన ఎమ్మెల్యే ఉన్నప్పటికీ టిడిపి నాయకులు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టారు. ఇదే వివాదానికి దారి తీసింది. మరి భవిష్యత్తులో ఈ పరిణామాలు ఎటు దారితీస్తాయి? అన్నది చూడాలి.

# పోలీసు విచారణకు కోవూరు మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి.. ఏం జరిగిందంటే..?



కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని శుక్రవారం పోలీసులు విచారించారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని అవమానించేలా అసభ్యకర వ్యాఖ్యలు చేశారని మాజీ ఎమ్మెల్యేపై పోలీసులు కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ముందస్తు బెయిలు తెచ్చుకున్న ప్రసన్నకుమార్ రెడ్డిని పోలీసులు సుమారు 3 గంటల పాటు విచారించారు. దాదాపు 40 ప్రశ్నలు అడిగిన పోలీసులు ప్రసన్నకుమార్ రెడ్డి నుంచి లిఖితపూర్వకంగా సమాధానాలు స్వీకరించారు. కొద్దిరోజుల క్రితం కోవూరులోని వైసీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడిన ప్రసన్నకుమార్ రెడ్డి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై దారుణ వ్యాఖ్యలు చేసినట్లు వీడియోలు వైరల్ అయ్యాయి. దీంతో ఆయన ఇంటిపై టీడీపీ కార్యకర్తలకు దిగారు. దీంతో మరింత ఆగ్రహం చెందిన ప్రసన్నకుమార్ రెడ్డి ఎమ్మెల్యేపై తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించారు. అయితే ఆయన వ్యాఖ్యలతో తీవ్రంగా కలత చెందిన ఎమ్మెల్యే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఫిర్యాదుతో కేసు నమోదుచేసిన పోలీసులు ప్రసన్నకుమార్ రెడ్డి అరెస్టుకు ప్రయత్నించారు. అయితే తనపై నమోదైన కేసులో అరెస్టు నుంచి రక్షించాలని నిందితుడు ప్రసన్నకుమార్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. నిందితుడిపై ఏడేళ్లలోపు శిక్ష పడే కేసులు నమోదు అవడంతో నోటీసు ఇచ్చి విచారణ జరపాలని కోర్టు ఆదేశించింది. దీంతో హైకోర్టు సూచన మేరకు ఈ రోజు మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డిని పోలీసులు విచారించారు. అయితే తనపై ఫిర్యాదు చేయడాన్ని ప్రసన్నకుమార్ రెడ్డి తేలిగ్గా తీసుకున్నారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజమన్నారు. ఇలాంటి విషయాల్లో కేసులు పెడితే జైళ్లు, కోర్టులు సరిపోవంటూ వ్యాఖ్యానించారు.

# మనోళ్లే అయినా.. చంద్రబాబుకు ఇబ్బందే ..!



రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కాంట్రాక్ట్ పనులకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు పెద్ద సమస్య ఎదురయింది. ఇప్పటివరకు రాష్ట్రంలో రహదారులు, తాగునీటి, సాగునీరు ప్రాజెక్టులకు సంబంధించి దాదాపు టిడిపికి అనుకూలంగా ఉన్నటువంటి కాంట్రాక్టర్లను ఎంపిక చేసి, వారికి ఇస్తున్నారనేది పెద్ద చర్చ. సరే ఏదైతే ఏమైంది.. ప్రజలకు పనులు కావడం ముఖ్యం. ప్రభుత్వానికి తొందరగా పనులు చేయటం ముఖ్యం. అనే ఈ కాన్సెప్ట్ ని ఎంచుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కాంట్రాక్టర్లను ప్రోత్సహిస్తున్నారు. అయితే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఒక కీలక ప్రతిపాదన అటు ముఖ్యమంత్రికి, ఇటు కాంట్రాక్టర్లకు కూడా తీవ్ర సంకటంగా మారింది. ఉదాహరణకు ప్రస్తుతం ఉన్న నిబంధనలు, నియమాలను పరిశీలిస్తే ఏదైనా ఒక రహదారిని కాంట్రాక్టర్ నిర్మిస్తే దానిని మూడు సంవత్సరాల పాటు మాత్రమే నిర్వహించాల్సి ఉంటుంది. అంటే ఆ మూడు సంవత్సరాల్లో ఏదైనా లోపాలున్న, ఆ రహదారి పాడైన, ఆ కాంట్రాక్టర్ బాధ్యత వహించాలి. ఈ మూడేళ్ల కాలంలోనే ప్రభుత్వం అతనికి చెల్లించాల్సినటువంటి మొత్తాన్ని చెల్లించేస్తుంది.

అయితే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చినటువంటి కొత్త నిబంధన ప్రకారం.. 10 సంవత్సరాల పాటు కాంట్రాక్టర్ బాధ్యత వహించాలి. అది చిన్న రహదారి అయినా పెద్ద ప్రాజెక్టు అయినా సాగునీటి ప్రాజెక్టు అయినా తాగునీటి ప్రాజెక్టు అయినా కూడా సదరు కాంట్రాక్టర్ 10 సంవత్సరాలు పాటు ఆ ప్రాజెక్టుకు బాధ్యత వహించాలి. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను తొలి ఐదు సంవత్సరాలు పాటు విడతల వారీగా ఇస్తారు. కాంట్రాక్టర్ ఖర్చు చేసే సొమ్మును కేంద్ర ప్రభుత్వం భర్తీ చేయాల్సి ఉంటుంది. ఈ నిధులు మాత్రం పది సంవత్సరాలు పాటు కొనసాగిస్తారు.

ఇది సమస్యగా మారింది. సాధారణంగా అంత సుదీర్ఘకాలం పాటు కాంట్రాక్టర్లు వేచి చూసే పరిస్థితి లేదు. ఎందుకంటే వారు కూడా అప్పులు తీసుకొచ్చి పనులు చేయిస్తారు. అలాగే కూలీలకు, సామాగ్రికి, యంత్రాలకు ఖర్చు పెడతారు. కాబట్టి అంత సుదీర్ఘకాలం పాటు ఎదురు చూసే పరిస్థితి వారికి కనిపించడం లేదు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు పదివేల కోట్ల రూపాయలకు పైగా చేపట్టాల్సిన పనులు ఆగిపోయాయి. ఇదే విషయాన్ని తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తావించారు. 'మన వాళ్లు కూడా రావడం లేదా' అని మంత్రుల వద్ద ఆయన ప్రశ్నించారు. దీనికి మంత్రులు కూడా రావడం లేదనే సమాధానం చెప్పారు. సుదీర్ఘ కాలం పాటు వేచి ఉండడం, వారు ఖర్చు చేసిన సొమ్మును 10 సంవత్సరాల పాటు నిలిపివేయడం వంటివి ప్రధాన సమస్యగా మారాయిని, దీంతో కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని చెప్పుకొచ్చారు. అయితే ఇది కేంద్రం పెట్టిన నిబంధన అని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేయలేదని చంద్రబాబు చెప్పుకొచ్చారు.

అయితే దీనివల్ల స్థానికంగా పనులు నిలిచిపోయే ప్రమాదం ఏర్పడడం.. మళ్లీ వచ్చే ఎన్నికల నాటికి ప్రభుత్వం సమాధానం చెప్పుకోవాల్సి రావడం వంటివి ఇబ్బందికరంగా మరనున్నాయి. దీనికి మధ్య మార్గంగా ఏం చేయాలనే దానిపై చంద్రబాబు ఆలోచన చేస్తున్నారు.

# జైలు పిలుస్తోంది.

**వరసబెట్టి జగన్ కోటరీ ఖాళీ అవుతుందా? కటకటాల వెనక్కు తప్పదా?**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు అంత్యంత సన్నిహితులుగా ఉన్నవారంతా జైలు ఊచలు లెక్కపెట్టేందుకు సిద్ధంగా ఉండాల్సిందే. గత ఐదేళ్లలో జగన్ కు అనుకూలంగా ఉన్న అనేక మందిని ఇప్పటికే జైలుకు పంపారు. మద్యం స్కామ్ కేసులో ముఖ్యమంత్రి కార్యాలయంలో పనిచేసిన మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి తో పాటు ఓఎస్డీగా వ్యవహరించిన కృష్ణమోహన్ రెడ్డి, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు తాజాగా మిధున్ రెడ్డి కూడా అరెస్ట్ అయ్యారు. అంటే జగన్ కు అత్యంత సన్నిహితంగా వ్యవహరించిన వారు ఇదే కేసులో జైలులో ఉన్నట్లయింది. జగన్ కు అత్యంత ఆప్తులుగా గత ఐదేళ్లలో వ్యవహరించిన వారందరూ వరసగా జైలుకు వెళుతున్నారు.

**అటవీ భూముల కేసు...**

కేవలం మద్యం కేసు మాత్రమే కాదు.. అనేక కేసులు వరసగా వైసీపీ నేతలను చుట్టుముట్టేటట్లు కనిపిస్తున్నాయి. తర్వాత మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ శాఖ భూములను కబ్జా చేశారన్న ఆరోపణలపై అరెస్ట్ చేసే అవకాశాలను కొట్టిపారేయలేం. ఎందుకంటే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇద్దరూ తొలి నుంచి వైరంతో ఉన్నవాళ్లే. కళాశాలలో చదివే నాటి నుంచి వీరి మధ్య వైరం ఉందంటారు. అదే వైరం రాజకీయాల్లోనూ కొనసాగుతూ వచ్చింది. ఇక మద్యం స్కామ్ కేసులో కాకుంటే మరొక కేసులో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కూడా అరెస్ట్ అయ్యే అవకాశాలున్నాయని చెబుతున్నారు. ఇప్పటికే పలు కేసులు ఆయనపై నమోదయ్యాయి.

**ఐదేళ్ల కాలంలో...**

మరొకవైపు గత ఐదేళ్ల కాలంలో సకల శాఖ మంత్రిగా వ్యవహరించారని తెలుగుదేశం పార్టీ ఆరోపించిన సజ్జల రామకృష్ణారెడ్డిని కూడా కేసులు వదిలపెట్టవన్నది వాస్తవం. ఆయనపై కూడా కేసులు నమోదు చేయడమే కాకుండా కటకటాలు లెక్కపెట్టిస్తారన్న టాక్ బలంగా వినపడుతుంది. ఐదేళ్ల పాటు తమ పార్టీ కార్యకర్తలు, నేతలపై అక్రమ కేసులు బనాయించడంలోనూ, పోలీసు అధికారులకు డైరెక్షన్ ఇవ్వడంలో సజ్జల రామకృష్ణారెడ్డి ప్రమేయం ఉందని తెలుగుదేశం పార్టీ శ్రేణులు గుర్రుగా ఉన్నాయి. సోషల్ మీడియాలోనూ ఆయన అరెస్ట్ ఎప్పుడంటూ ప్రశ్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే సజ్జల రామకృష్ణారెడ్డిని కూడా త్వరలో అరెస్ట్ చేస్తారన్న ప్రచారం అయితే ఊపందుకుంది. ఈ ఏడాదిలోనే ఈ కేసులన్నీ పూర్తిచేసి కీలమైన నేతలను అరెస్ట్ చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తుంది.

# ఈ ఐదు హ్యాబిట్స్ మీకు ఉంటే.. మంచి ఆరోగ్యం సొంతం

## నిత్యం వ్యాయామాలు చేయాల్సిందే

## పోషకాహారం తీసుకోవాలి

## ప్రతి రోజూ 7-9 గంటల పాటు నాణ్యమైన నిద్ర

## ఒత్తిడి ఎక్కువ కాకుండా చర్యలు తీసుకోవాలి

ఆరోగ్యంగా ఉండాలని కోరుకోని వారు ఉండరు. కానీ, మిగతా విషయాల పట్ల ఉన్న శ్రద్ధ ఆరోగ్యం విషయంలో చూపించరు. దీంతో క్రమంగా ఆరోగ్యానికి నష్టం జరుగుతుంటుంది. నడి వయసుకే ఎన్నో ఆరోగ్య సమస్యలు మొదలవుతుంటాయి. సాధారణంగా 60 ఏళ్లు దాటిన వారికి వృద్ధాప్యంలో అనారోగ్య సమస్యలు రావడం సహజం. కానీ 30-40 ఏళ్లకే ఆరోగ్యం విషయంలో సమస్యలు రావడం అంటే కచ్చితంగా శ్రద్ధ తీసుకోవాల్సిందే. 30-40 ఏళ్లకే వృద్ధాప్యపు ఛాయలు రాకూడదని కోరుకుంటే, 50 ఏళ్లు దాటినా నడి వయసు వారి మాదిరే యవ్వనంగా కనిపించాలంటే అదేమీ పెద్ద కష్టమైన విషయం కాదు. కాకపోతే కొన్ని చర్యలను పాటించాల్సి ఉంటుంది.
వృద్ధాప్యంలో కణాలు దెబ్బతినడం, క్షీణించడం మొదలవుతుంది. కణాల మధ్య మెరుగైన కమ్యూనికేషన్ ప్రక్రియ బలహీనపడుతుంది. కొన్ని చర్యల ద్వారా ఈ ప్రక్రియలను నిలువరించామంటే యవ్వనంగా ఉండొచ్చు.
రోజువారీ వ్యాయామాలు జీవన విధానంలో భాగం చేసుకోవాలి. వారంలో కనీసం ఐదు రోజుల పాటు, రోజుకు 30-45 నిమిషాల పాటు చేయాల్సి ఉంటుంది. వాకింగ్, జాగింగ్, రన్నింగ్, స్విమ్మింగ్, ఏరోబిక్ వ్యాయామాలు, జిమ్ లో కసరత్తులు ఏవైనా కావచ్చు. ముఖ్యంగా గుండె బలపడడానికి వ్యాయామాలు ఉంటాయి. వాటిని కూడా చేయాలి.
ఆహారానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. ఏదో ఒకటి లేదంటే రుచికరమైనది తినేశామంటే కుదరదు. తీసుకునే ఆహారం ఏదైనా కానీ, అందులో పోషకాలు ఉండాలి. ముడి ధాన్యాలు, తృణ ధాన్యాలు, కూరగాయలు, ఆకుపచ్చని



కూరగాయలు తీసుకోవాలి. అదే సమయంలో చక్కెరలు, ప్రాసెస్డ్ ఫుడ్స్, స్నాక్స్ తీసుకోకూడదు.
ఇక నాణ్యమైన నిద్ర చాలా అవసరం. రోజులో 7 నుంచి 9 గంటల వరకు నిద్ర పోవచ్చు. కాకపోతే ఈ నిద్ర కూడా కలత నిద్ర అవ్వకూడదు. అవాంతరాల్లేని నాణ్యమైన, గాఢనిద్ర అవ్వాలి. ఇందు కోసం నిద్రకు గంట ముందు నుంచి ఎలక్ట్రానిక్ ఉపకరణాలను వినియోగించకూడదు. పడకగదిలో వెలుతురు లేకుండా చూసుకోవాలి. నిద్రకు, రాత్రి భోజనానికి మధ్య 2 గంటల విరామం ఉండాలి.
ఒత్తిడి లేకుండా చూసుకోవడం కూడా ఆరోగ్యం పరంగా అత్యంత అవసరం. ఒత్తిడి ఎక్కువైపోతే కణాలకు నష్టం జరుగుతుంది.
మధుమేహం, బీపీ, కేన్సర్, గుండె జబ్బుల వంటి సమస్యలు స్ట్రెస్ వల్ల వస్తాయని ఎన్నో అధ్యయనాల్లో వెల్లడైంది. ఆదుర్దాగా కాకుండా కాస్త నిదానంగా పనులు చేసుకోవడం, సమయానికి ముందుగానే బయల్దేరడం, మెడిటేషన్, యోగాసనాలు స్ట్రెస్ నుంచి విముక్తి కల్పిస్తాయి.
ఇక సామాజిక సంబంధాలు కూడా మన ఆరోగ్యం విషయంలో ప్రభావం చూపిస్తాయి. మంచి స్నేహితులతో, కుటుంబ సభ్యులతో తగినంత సమయం గడపాలి.


# కిడ్నీల ఆరోగ్యానికి మంచి నీళ్ల సాయం... అంతా ఇంతా కాదు!

**జీవరాశి మనుగడకు కీలకంగా ఉన్న మంచినీరు**

**శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవాలంటున్న నిపుణులు**

**తగినంత నీరు తాగకపోతే యూరిక్ యాసిడ్ పేరుకుపోయే ప్రమాదం**

**కిడ్నీలో రాళ్లు, గౌట్ వంటి సమస్యలకు ప్రధాన కారణం యూరిక్ యాసిడ్**



భూమిపై జీవానికి ప్రాణాధారం నీరు. మనిషి ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో కీలకపాత్ర నీటిదే. ముఖ్యంగా కిడ్నీల పనితీరుకు తోడ్పాటు అందిస్తూ మంచి నీరు అత్యంత ప్రముఖ పాత్ర పోషిస్తుంది. అయితే, నీళ్లు కిడ్నీల ఆరోగ్యాన్ని ఎలా కాపాడతాయో చూద్దాం!
మానవ దేహంలోని వ్యర్థాలు మలమూత్రాల రూపంలో విసర్జితమవుతాయని తెలిసిందే. మూత్రం ద్వారా యూరిక్ యాసిడ్ వంటి ఘాటైన పదార్థాలు బయటికి పోతాయి. కొన్నిరకాల పదార్థాలు తిన్నప్పుడు, కూల్ డ్రింక్స్, మద్యం సేవించినప్పుడు శరీరంలో యూరిక్ యాసిడ్ అధిక మొత్తంలో పేరుకుపోతుంది. దీన్ని బయటికి పంపించే పని కిడ్నీలదే.
అయితే నీరు తక్కువగా తాగడం వల్ల శరీరంలో పెరిగిపోయిన యూరిక్ యాసిడ్ నిల్వలను కిడ్నీలు పూర్తిగా విసర్జించలేవు. దాంతో కిడ్నీలో రాళ్లు, గౌట్ వంటి కీళ్ల సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఇలాంటి సమస్యలతో వైద్యుల వద్దకు వెళితే, వారు వీలైనంత అధికంగా మంచినీళ్లు తాగమనే చెబుతారు. మంచినీళ్లు తాగడం వల్ల రక్తంలోని యూరిక్ యాసిడ్ పల్చబడుతుంది. అప్పుడది కిడ్నీల ద్వారా వడపోతలకు గురై వ్యర్థాలు మూత్రం ద్వారా వెలుపలికి వచ్చేస్తాయి. నీళ్లు సరిగా తాగకపోతే, మూత్రం మరింత గాఢతను సంతరించుకుంటుంది . కిడ్నీలు యూరిక్ యాసిడ్ ను వడపోయడంలో సమర్థవంతంగా పనిచేయలేవు. అలాంటప్పుడు యూరిక్ యాసిడ్ శరీరంలో అధిక మొత్తంలో పోగుపడుతుంది. అది ఘనీభవించి రాళ్లుగా మారుతుంది. ఇతర అనారోగ్య సమస్యలు కూడా మొదలవుతాయి.
శరీరంలో యూరిక్ యాసిడ్ అధికంగా ఉత్పత్తికావడానికి పలు కారణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఒబేసిటీతో బాధపడుతున్న వారిలో యూరిక్ యాసిడ్ స్థాయిలు అధికంగా ఉంటాయని తెలిపారు. మంచినీళ్లు ఎక్కువగా తాగకపోవడం వల్ల ఆరోగ్యకరమైన శరీర బరువును కొనసాగించలేరని, ఇలాంటివాళ్లు బరువు పెరగడమో, ఊబకాయులుగా మారడమో జరుగుతుందని, దాంతో యూరిక్ యాసిడ్ తో కలిగే సమస్యల బారినపడుతుంటారని నిపుణులు వివరించారు. లేకపోతే కిడ్నీలపై విపరీతమైన భారం పడుతుందని, క్రమంగా ఇది కిడ్నీల వైఫల్యానికి దారితీస్తుందని వివరించారు. ఇలాంటి సమస్యల బారినపడకూడదనుకుంటే అందుకు నీళ్లే ఔషధం అని స్పష్టం చేశారు. నీళ్లు కిడ్నీల పనితీరునే కాకుండా, విషపదార్థాల ఏరివేతలో సహాయపడే కాలేయానికి తోడ్పాటునందిస్తాయని తెలిపారు. శరీరంలో హానికర పదార్థాల వడపోతకు సహకరించే ఏ అవయవానికైనా మంచి నీళ్లే మంచి మిత్రుడు అనొచ్చని పేర్కొన్నారు.

# సీనియర్ల దారిలోనే రష్మిక?



కిరిక్ పార్టీతో కెరీర్ ను స్టార్ట్ చేసిన రష్మిక ఆ తర్వాత ఛలో సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చారు. మొదటి సినిమాతోనే హిట్ అందుకున్న రష్మిక గీతా గోవిందం సినిమా తర్వాత స్టార్ హీరోలందరితో సినిమాలు చేసి తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్ గా మారారు. కన్నడ నటిగా జర్నీని మొదలుపెట్టిన రష్మిక ఇప్పుడు నేషనల్ క్రష్ గా ఓ వెలుగు వెలుగుతున్నారు.కేవలం తెలుగులోనే కాకుండా తమిళ, హిందీ భాషల్లో కూడా సినిమాలు చేసి అన్ని భాషల్లోనూ తన సత్తా చాటుతున్న రష్మిక గురించి ప్రస్తుతం సోషల్ మీడియాలో ఓ క్రేజీ వార్త వినిపిస్తోంది. అల్లు అర్జున్- అట్లీ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న సినిమాలో రష్మిక నటిస్తున్నారని అంటున్నారు. అయితే ఇదేమీ క్రేజీ న్యూస్ కాదు, రష్మిక ఆ సినిమాలో నెగిటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్ లో కనిపించనున్నారని వార్తలొస్తున్నాయి.ఆల్రెడీ దాని కోసం లాస్ ఏంజెల్స్ లో లుక్ టెస్ట్ కూడా పూర్తవడంతో అల్లు అర్జున్ అట్లీ ప్రాజెక్టులో రష్మిక భాగం కావడం కన్ఫర్మ్ అని అందరూ భావిస్తున్నారు. కెరీర్ స్టార్టింగ్ నుంచి ఛాలెంజెస్ ను స్వీకరిస్తూ వస్తున్న రష్మిక ఈసారి చాలా పెద్ద డెసిషనే తీసుకున్నారు. రష్మిక కెరీర్ మొదటి నుంచి కూడా కథ విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటూ వచ్చారు.అయితే తన పాత్రకు ప్రాధాన్యం ఉండటంతో పాటూ, కమర్షియల్ సినిమాల్లో డ్యాన్సులు, స్క్రీన్ ప్రెజెన్స్ తో ఆడియన్స్ ను ఆకట్టుకోవడం లాంటివి చేసిన రష్మిక పుష్ప, ఛావా, యానిమల్ సినిమాలతో బాక్సాఫీస్ వద్ద మంచి మార్కెట్ ను పెంచుకున్నారు. అయితే రష్మికను అందరి హీరోయిన్ల నుంచి భిన్నంగా ఉంచింది మాత్రం ఆమె స్క్రిప్ట్ సెలక్షనే. రష్మిక నచ్చనివాళ్లు ఆమెను ట్రోల్ చేసినా ఆమె మాత్రం ఎప్పటికప్పుడు తాను నటించిన సినిమాలతో ఆడియన్స్ కు హిట్స్ అందిస్తూనే ఉన్నారు.ప్రస్తుతం పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్న రష్మిక హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమాలు కూడా చేస్తున్నారు. ఒకప్పుడు సౌందర్య, మీనా, రమ్యకృష్ణ లాంటి హీరోయిన్లు ఓ వైపు గ్లామర్ హీరోయిన్లుగా నటిస్తూనే మరోవైపు నెగిటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్లు చేసి ఆడియన్స్ ను ఆకట్టుకున్నట్టు ఇప్పుడు రష్మిక కూడా వారి దారిలోనే వెళ్తూ కొత్తగా ట్రై చేయాలని చూస్తున్నారని తెలుస్తోంది. ప్రస్తుతానికైతే ఈ విషయంలో ఎలాంటి అధికారిక ప్రకటన వచ్చింది లేదు. కానీ ఒకవేళ రష్మిక అల్లు అర్జున్ అట్లీ మూవీ చేస్తే మాత్రం ఆ సినిమా తర్వాత రష్మిక కెరీర్ కు ఇక ఇప్పట్లో తిరుగనేదే ఉండదు.



**అనుకృతి వాస్ అద్భుతమైన రెడ్ బ్లేజర్ లుక్‌లో మెరుస్తోంది**



**నటాసా స్టాంకోవిక్ క్యాజువల్ డెనిమ్ స్టైల్‌లో మెరిసింది**

# నా కోరిక కోసం ఆ పనులు అస్సలు చేయను



కొంతమంది హీరోయిన్లు సినిమా కోసం ఏం చేయడానికైనా సై అంటారు. కానీ కొందరు మాత్రం ఎలాంటి పాత్రలు చేయాలి? ఎంతవరకు గ్లామర్ రోల్స్ చేయొచ్చు? ఎక్స్‌పోజింగ్ ఎంత వరకు చేయొచ్చనే విషయంలో చాలా క్లారిటీగా ఉంటారు. ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ కూడా తన పాత్ర విషయంలో, ఎక్స్‌పోజింగ్ విషయంలో కొన్ని రూల్స్ ఉన్నాయంటున్నారు.

ఎవరు చెప్పినా, ఎంత ప్రెజర్ ఉన్నా తాను చేయని పనులు కొన్ని ఉన్నాయని నిధి అగర్వాల్ రీసెంట్ గా క్లారిటీ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ హీరోగా వస్తోన్న హరి హర వీరమల్లు సినిమాలో నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటించారు. ఏఎం జ్యోతికృష్ణ దర్శకత్వంలో వస్తోన్న వీరమల్లు జులై 24న రిలీజ్ కానుండగా, చిత్ర ప్రమోషన్స్ లో నిధి అగర్వాల్ చాలా యాక్టివ్ గా పాల్గొంటున్నారు.

ఈ సినిమా కోసం ఐదేళ్ల పాటూ కష్టపడిన నిధి అగర్వాల్ వీరమల్లులో పంచమి పాత్ర కోసం భరత నాట్యం, గుర్రపు స్వారీలో స్పెషల్ ట్రైనింగ్ కూడా తీసుకున్నారు. సినిమాలోకి కీలక సన్నివేశం భరతనాట్యం నేపథ్యంలో ఉంటుందని, వీరమల్లులో తన క్యారెక్టర్‌కు ఎవరూ ఊహించని ట్విస్ట్ కూడా ఉందని చెప్పిన నిధి, తనకు మాస్ హీరోయిన్ అవాలని కోరికగా ఉందని తెలిపారు.మాస్ ఇమేజ్ రావాలంటే బికినీ, లిప్ లాక్,

ఇంటిమేట్ సీన్స్ చేయాల్సి ఉంటుంది కదా అని యాంకర్ అడగ్గా, దానికి నిధి చాలా సింపుల్ గా, స్ట్రాంగ్ గా సమాధానమిచ్చారు. అలాంటివన్నీ తాను చేయనని, తన లిమిట్స్ తనకు తెలుసుని, తన పేరేంట్స్ తో కలిసి చూడలేని సీన్స్ లో తాను నటించనని, అలాంటి సీన్స్ చేయకపోయినా మాస్ హీరోయిన్ అవొచ్చని, మంచి కథలను ఎంచుకుని కష్టపడి పని చేయడానికి ప్రయత్నిస్తానని నిధి పేర్కొన్నారు.